

శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 03 నేపథ్యం : శ్రీ సార్ లీలలు - బోధ వైశాఖ పౌర్ణమి
సంచిక : 12 తేదీ : 07 మే 2020

| | |
|---|---|
| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సుబ్బరామయ్య సార్ శ్రీ వెంకయ్య స్వామి యొక్క లీలలను వివరించే విధానం మనందరికీ పారాయణ చేసే విధానం తెలుపుతుంది.<br>http://saimastersevatrust.org/Speeches/Caset3_SirGuruShuthi_19Punchrs_Viswasam_Sadhana.mp3 |

తవ కథామృతం తప్త జీవనం - కవి భిరీడితం కల్మషాపహం ।
శ్రవణ మంగళం శ్రీ మధాతతమ్ - భువి గ్రనన్తియే భురిదా జనాః ॥

## సార్ లీలలు

సర్వ సమర్థుడు 2

సద్గురు సేవ - నిష్కామ కర్మ 4

ఆరోగ్య ప్రదాత 6

సర్వమూ తెలిసిన సార్ 8



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

# సర్వ సమర్ధుడు

శివరత్నం తన ఊరిలో ఒకసారి తన కారణంగా రెండు కరెంటు వైర్లు రాసుకుని చుట్టుపక్కల ఎలక్ట్రిక్ మోటార్లు అన్నీ కాలిపోయాయి. వారందరూ శివరత్నం ఆర్ధిక పరిస్థితి కూడా లెక్క చేయకుండా వారి మోటార్ ల ధర చెల్లించమని గట్టి వత్తిడి చేసారు. శివరత్నంకు దారిలేక ఆ గ్రామస్తులతో 'నేను ప్రతి శనివారం గొలగమూడి వెళ్ళి వస్తాను. ఈ రోజు శనివారం కాబట్టి గొలగమూడి వెళ్ళి వచ్చిన తర్వాత సోమవారం మాట్లాడుకుందాము" అని చెప్పి గొలగమూడి సార్ సన్నిధి కి వచ్చి విన్నవించుకున్నాడు. సార్ "శ్రీ వెంకయ్యస్వామి వారి సన్నిధికి వెళ్లి అగ్ని గుండంలో కొబ్బరికాయ వేసి నిశ్చింతగా మీ వూరు వెళ్ళమన్నారు". అలానే శివరత్నం తన ఊరికి వెళ్ళగా, ఇదివరకు ఏమీ జరగనట్లు ఇంక ఆ విషయమై ఎవరూ ప్రస్తావనే తీసుకు రాలేదు! ముందు పోలీసుల వరకు వెళ్ళిన తతంగం ఇప్పుడు ఇలా సద్దు మణిగేటట్లు చేయటం ఆ సర్వసమర్ధునికే చెల్లింది.

ఒకసారి గొలగమూడి సత్సంగం లో సార్ "మరల, మరల అన్యాయం జరుగుతుంటే చూస్తూ వూరుకున్నందుకు భీష్ముడంతటి వారికే చెల్లదని" చెప్పారు. ఆ వారం చివరిలో శివరత్నం తన ఊరి నుండి గొలగమూడికి ప్రయాణిస్తున్న బస్సులో ఒక తాగిన వ్యక్తి తన భార్యతోనే ఎంతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. అందరూ చూస్తున్నారు గాని ఏమీ పట్టించుకోలేదు. శివరత్నంకు ఏ (సార్) ప్రేరణ వల్లనో ఆ తాగిన వ్యక్తిని ఎదిరించే సరికి అందరూ తోడు నిలిచారు. అతను శివరత్నంను బెదిరించి ఊరిలో ఎలా ఉంటావో చూస్తానన్నాడు. శివరత్నం సార్ కు చెబితే సార్ అభయం ఇచ్చారు. తరువాత ఎట్టి ఇబ్బందీ కలుగలేదు.

శివరత్నం అక్క కొడుకుని కాలేజీలో ఒక విషయమై ప్రిన్సిపాల్ అరిచాడు. ఆ పిల్లవాడు ఆ బాధను తట్టుకోలేక ఎవరికీ చెప్పక ఇంటోంచి వెళ్లిపోయాడు. రెండు రోజులు చూసి శివరత్నం బావ శివరత్నంకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. శివరత్నం తన బావతో తను గొలగమూడిలో ఉన్నానని చెప్పి, తన బావని గొలగమూడి రమ్మని చెప్పాడు. ఆయన వచ్చిన తర్వాత ఆ విషయం సుబ్బరామయ్య సార్ కి చెప్పాడు. సార్ ఒక నిమిషం మౌనంగా ఉండి తర్వాత శివరత్నం బావతో "మీరు మీ పిల్లవాడి గురించి వెతకటం ఆపేసి వెంకయ్య స్వామి దగ్గర 108 ప్రదక్షిణలు చేసి ఇంటికి వెళ్ళండి" అని చెప్పారు. శివరత్నం బావకు అంతకు కొద్ది రోజుల ముందరే చికెన్ గునియా వచ్చింది. అందువలన ఆయనకు ఒళ్ళు నొప్పులు విపరీతంగా ఉండటంతో ప్రదక్షిణలు

చేయాలంటే భయపడ్డాడు. కానీ స్వామి దర్శనం అయిన తర్వాత ఆయన మనస్సు ఏమి మారిందో కానీ ఒళ్లునొప్పులతోనే ఏడుస్తూ 108 ప్రదక్షిణలు చేశాడు. ప్రదక్షిణలు చేసిన తర్వాత వాళ్ల ఊరుకి వెళ్లి ఇంటిలోకి వెళ్ళగానే వాళ్ళ అబ్బాయి తిరుపతి నుంచి ఫోన్ చేసి "నాన్నా! నేను తిరుపతిలో ఉన్నాను. మా కాలేజీ ప్రిన్సిపాల్ అరిచారని నేను చనిపోదామనుకున్నాను. కానీ నాకు మనసు మారింది. నేను ఇంటికి వచ్చేస్తాను" అని చెప్పాడు. ఇది కేవలం సుబ్బరామయ్య సార్ కృప. సార్ కి అన్ని విషయాలు తెలుసు. అంతేగాక ఆ పిల్లవాడి మనస్సు మార్చి ఇంటికి ఫోన్ చేయించి ఇంటికి తీసుకు వచ్చారు. సారు సర్వ సమర్ధుడు!

చిత్తరంజన్ గారు హైదరాబాద్ లో నాంపల్లిబాబా గారి దర్శనం చేసుకుంటూ ఉండేవారు. తన స్నేహితుడు రామకృష్ణ ద్వారా గొలగమూడిలో శ్రీ వెంకయ్యస్వామి, సార్ ల దర్శనం చేసుకున్నారు. సార్ వ్రాసిన గ్రంధాలు తీసుకుని చదువుకుంటుండే వారు. సార్ సమాధి అయిన తర్వాత సార్ లీలలు గల “శ్రమతో సేవ – సేవతో కైవల్యం” అనే గ్రంధాన్ని నాంపల్లి బాబా సమాధి పూజారి అప్పారావు గారు ఇచ్చారు. ఒకరోజు హైదరాబాద్ నుండి ఇండోర్ కు ఇండిగో flight లో వెళుతూ మనస్సులో నా ప్రక్కనున్న సీట్ లో ఎవరూ కూర్చోకూడదు. సాయిబాబాను కూర్చో పెడతాను. మనస్సులో అనుకున్నట్టే నా ప్రక్కనున్న సీట్ లో ఎవరూ కూర్చోలేదు. ఆ ప్రయాణంలో “శ్రమతో సేవ – సేవతో కైవల్యం” గ్రంథం పారాయణ చేశాను. కొన్ని రోజులకు సార్ ఇప్పుడు లేరు కదా అనుకుంటే ఆనాటి రాత్రి నా కలలో “ఒక ఇంట్లో మధ్య సార్ ఇటుక రంగు షర్టు, గళ్ళ లుంగీ, గడ్డంతో కూర్చుని ఉన్నారు. సార్ ముఖం pleasing గా ఉంది”. తర్వాత రోజు నుండి చిత్తరంజన్ మనస్సు ప్రశాంతంగా ఉంది.

వేణుగోపాల్ గారు శ్రీ సార్ ఆశీస్సులు తీసుకుని ఎల్ టి సి మీద డార్జిలింగ్ కి కుటుంబంతో సహా వెళ్లారు. డార్జిలింగ్లో అప్పటిదాకా వర్షం, మబ్బు పట్టి ఉన్న వాతావరణం పూర్తిగా మారిపోయి వేణుగోపాల్ గారు ఉన్నంతకాలం అక్కడ బయట తిరగటానికి ఎండ వచ్చి హాయిగా ఉన్నది. వేణుగోపాల్ గారు వెనక్కి వచ్చిన తర్వాత అంతకు ముందు ఎట్లా వర్షం ఉన్నదో అలాంటి వాతావరణం డార్జిలింగ్ లో తిరిగి వచ్చేసింది. సద్గురు ఆశీస్సులతో చేసిన యాత్రలే కాక ప్రయాణాలు కూడా సఫలమవుతాయి అని తెలుస్తోంది.

# సద్గురు సేవ - నిష్కామ కర్మ

వేంకటేశ్వర రావు తనకు సార్ ప్రసాదించిన పుస్తకాల ముద్రణ సేవ గురించి ఇలా చెపుతున్నారు :

వేంకటేశ్వర రావు (హైదరాబాదు) ఉద్యోగంలో జాయిన్ అయిన తర్వాత సార్ దగ్గరికి వెళితే సార్ 70 వేలు రూపాయలు ఇచ్చి వార్తాలాపం ప్రింట్ చేయించమన్నారు. వేంకటేశ్వర రావుకు ప్రింటింగ్ గురించి ఏమీ తెలియకపోయినా సార్ కు మాత్రం అడ్డు చెప్పలేదు. అతను హైదరాబాద్ కు వెళ్ళిన తర్వాత సార్ సూచన ప్రకారం ఓం సాయి గ్రాఫిక్స్ లో ప్రింట్ చేయించాడు. ఒక రకంగా చెప్పాలంటే శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాష్టారికి ఇష్టమైన వార్తాలాపం గ్రంథం ముద్రణలో లేదు. ఈ బుక్ printing చేయించడంలో అతనికొచ్చిన అవకాశాన్ని తన మహద్భాగ్యంగా భావిస్తున్నాడు.

హైదరాబాదులో వేంకటేశ్వర రావు రూమ్మేట్ టైపింగ్ చేసేవాడు. అందువలన వేంకటేశ్వర రావు ఒక కంప్యూటర్ సిస్టమ్ కొన్నాడు. సార్ పంపించిన గ్రంధాలని అతని రూమ్మేట్ టైపు చేసేవాడు. వేంకటేశ్వర రావు ప్రూఫ్ రీడింగ్ చేసేవాడు. అలా గ్రంథ ముద్రణకి తన వంతు సేవ చేసే భాగ్యం సార్ కలిగించారని భావిస్తున్నాడు.

అంతేకాకుండా అంతకు ముందు దాకా నెల్లూరులో పుస్తకాల ప్రింటింగ్ చాలా కాస్ట్లీగా ఉండేది. ఎప్పుడైతే హైదరాబాద్ కు ప్రింటింగ్ మార్చారో అప్పటి నుండి చిన్న చిన్న పుస్తకాలు ఒక్కొక్కటి ఒక రూపాయికి ప్రింటింగ్ జరిగేది. సార్ ప్రతి సంవత్సరం దాదాపు రెండు నుంచి మూడు లక్షల రూపాయల పుస్తకాలు ప్రింటింగ్ చేయిస్తుంటారు. అంతేకాకుండా ఎక్కడ తక్కువ ఖర్చుకి ప్రింటింగ్ చేస్తారో తెలుసుకొని చేయించడం ద్వారా సార్ గ్రంధాలు తక్కువ ఖర్చుకి ప్రింటింగ్ అయ్యేవి, మన అందరికి తక్కువ ధరలో స్వామి లీలలు, చరిత్రలు లభ్యం కావటానికి సార్ ఆరాటం, చేయించే యత్నం మనకు మార్గ దర్శకం.

రవికుమార్ గారు శ్రీ సుబ్బరామయ్య సార్ యొక్క సేవను గురించి ఇలా చెపుతున్నారు : సార్ చెప్పింది చేస్తారు. చేసేదే చెపుతారు. ఒకసారి సార్ అమ్మగారికి చెయ్యి విరిగితే వైద్యానికి పుత్తూరుకి రెండు మూడు కిలోమీటర్ల శివార్లలో ఉన్న వైద్యాలయానికి తీసుకు వెళ్లారు. సార్ అక్కడికి వెళ్ళిన రోజు రాత్రి 11గంటలకు కాలు విరిగిన ఒకతనిని కొందరు మోసుకు వచ్చారు. వారు చాలా దూరం నుండి వచ్చినట్లున్నారు అందువలన అలసిపోయారు. అతనిని తీసుకు వచ్చిన వెంబడే వాళ్ళు నిద్రపోయారు. కానీ ఆ కాలు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

విరిగిన అతను నొప్పని, ఆకలి అని అంటున్నా ఎవరూ పట్టించుకోలేదు. సార్ అతని ఆకలి బాధకు చలించి అంత రాత్రి పూట రెండు మూడు కిలోమీటర్ల దూరం నడిచి ఊర్లోకి వెళ్లి అక్కడ ఏదో ఒక ఇంటిలో వెలుగు కనిపిస్తే ఆ ఇంటి వారిని విచారించి, ఆ దగ్గరలో ఉన్న హోటల్ కు వెళ్లి, వాళ్ళను నిద్ర లేపి, అల్పాహారాన్ని చేయించి, దాన్ని తీసుకు వెళ్లి ఆ కాలు విరిగిన అతని ఆకలి తీర్చారు. సార్ కి ఎవరూ కానీ వాళ్ళ కోసమో అంత చేసే సరికి ఆయనకి ఎంతటి కరుణ అని అనిపిస్తుంది. అంతేగాక సార్ రిస్క్ టేకర్ అనిపిస్తుంది.

రవికుమార్ గారు 'భగవంతునికి కాలం ఇస్తున్నాను అంటే కేవలం సార్ కృప మాత్రమే' అని అంటారు. సార్ పుస్తకాలలో చదివి భగవంతునికి ఒకే సమయం ఇవ్వటం రవికుమార్ గారు ప్రారంభించారు. కొంతకాలానికి 'ఆరతులు చేయలేక పోతున్నాను' అని రవికుమార్ గారు సార్ కి లెటర్ వ్రాస్తే సార్ "నాకు ఆరోగ్యం బాగుండే ప్రొద్దున్న రెండు గంటలకు లేస్తున్నానా, స్నానం చేస్తున్నానా, పూజ చేస్తున్నానా?" అని చెప్పినది రవికుమార్ గారిని మార్చేసినది. తర్వాత నుండి కొన్నిసార్లు ప్రయాణం చేస్తున్నప్పుడు కూడా పూజ కోసం సమయం రవికుమార్ గారు కేటాయించగలిగారు అంటే సార్ స్ఫూర్తిదాయక జీవిత విధానం మాత్రమే!

ఒకసారి శేషు కృష్ణ వాళ్ళ అమ్మగారు, అక్కగారు గొలగమూడిలో ఉన్నారు. సారు వారి దగ్గరకు వచ్చి "అమ్మా! సాయి మాస్టర్ నిలయం పైన అంతా కూడా చాలా దుమ్ము, ధూళిగా ఉంది. అది శుభ్రం చేసి పెడతారా! నేను నా అనే వాళ్ళకు మాత్రమే చెపుతాను" అని చెప్పారు. అప్పుడు మా అమ్మ మా అక్క 'సార్! మీరు చెప్పింది మేము చేస్తాము' అని చెప్పి మొదటి అంతస్తులో ఉన్న గదిని శుభ్రం చేసారు. ముఖ్యంగా పని చేయటం కన్నా కూడా సార్ అన్న మాట "నా అనే వాళ్ళకే చెప్తాను" అనేది మా మనసులో అలా నిలిచిపోయింది.

## ఆరోగ్య ప్రదాత

దారా నాగేశ్వర రావు గారి అమ్మాయికి (హైదరాబాద్) సంతానం పెళ్లి అయిన వెంటనే కలగలేదు. ఆ అమ్మాయి సార్ ను ప్రార్థన చేయమని చెబితే, నాగేశ్వర రావు గారు సార్ కు విన్నవించారు. సార్ "ఎవరి ప్రారబ్ధం వారే కడిగేసుకోవాలి, వారిని వీలున్నప్పుడల్లా క్రమం తప్పకుండా స్వామిని దర్శించుకోమన్నారు." అలా చేయగా కొద్ది సంవత్సరాల్లోనే వారికి సంతానం కలిగింది. తరువాత వారు గొలగమూడికి వచ్చినప్పుడు సార్ వారితో "మీకు దగ్గరలో ఉన్న నాంపల్లి బాబా సమాధి స్వామి సమాధి ఒక్కటే నాంపల్లి బాబా

గారిని సేవించుకో” మన్నారు.  వారు ఇప్పటికీ తరచు శ్రద్ధగా దర్శించుకొని, పారాయణ కూడా చేస్తారు.

వేంకటేశ్వర రావు భార్య గర్భం ధరించిన తర్వాత 5 వ నెలలో గొలగమూడి వెళ్లి సార్ ని దర్శించుకున్నారు. అప్పట్లో నడక కష్టమని స్వామి గుడిలో ఆమె 3 ప్రదక్షిణలు చేసింది. సార్ దగ్గరకి రాగానే ఆమెతో సార్ “ప్రదక్షిణలు చేసావా, అమ్మా?” అని అడిగారు. ఆమె మూడు ప్రదక్షిణలు చేశాను అని తృప్తిగా చెప్పింది. సార్ నవ్వి రోజూ కనీసం అర గంట అయినా టైం పెట్టుకుని ప్రదక్షిణలు చేయమన్నారు. అలా చేయటం వల్ల అప్పటికి ఉన్న శారీరక భాదలు తగ్గి, తర్వాత నార్మల్ డెలివరీ అయ్యింది. అప్పటి వరకు చాలా నెలలు నిండే వరకు గర్భవతులు వ్యాయామం గానీ, నడవటం గానీ చేయాలని తనకు తెలియదు. సార్ ఆ రీతిన అవసరమైనది చేయించి అనుగ్రహించారు.

అలానే ఆమె రెండవ సారి గర్భం ధరించిన సమయంలో కూడా సార్ ఇది వరలో చెప్పిన రీతిలో నామస్మరణ చేస్తూ ఉండేది. ఏ పని చేస్తున్నా స్మరణతో చేయటం కూడా ఆమెకు అలవాటు అయ్యింది. నెలలు నిండిన తరువాత ఆమె డాక్టర్ గారికి చూపించుకుని delivery  కి హాస్పిటల్ కు వెళుతుంటే ఉమ్మ నీరు పోయింది. అచ్చట స్కానింగ్ ద్వారా బిడ్డ కండిషన్ చూద్దామని డాక్టర్ ప్రయత్నిస్తే ఆస్పత్రిలో ఉన్న 3 స్కానర్లు పనిచేయలేదు. నామస్మరణలో ఉండటం వల్ల భయం అనిపించక డాక్టర్ తో “స్టెతస్కోప్ తో చెక్ చేస్తే బిడ్డ condition తెలుస్తుంది” కదా అని అడిగితే డాక్టర్ అలానే చూసి డెలివరీ చేసారు. నార్మల్ డెలివరీ అయ్యాక, ఆమెతో డాక్టర్ 'మీకు కొద్దిలో ఆపరేషన్ తప్పిపోయింది. బిడ్డ మెడకు ప్రేగు చుట్టుకుని ఉంది. స్కానర్ పనిచేసి ఉంటే ఆపరేషన్ చేసే వాళ్ళము' అన్నారు. స్వామి/సార్ స్మృతిరహిత ప్రసన్నులుగా మా ప్రార్థన లేకుండానే ఆపద తప్పించి, ఆపరేషన్ తప్పించారు.

వేంకటేశ్వర రావు అబ్బాయికి చిన్న వయస్సులో గవడ బిళ్ళలు జ్వరం వచ్చాయి. వాటి నొప్పి భరించటం కష్టంగా ఉండేది. ఆరు నెలల వరకూ తగ్గదన్నారు. ఇంక ఉండలేక వేంకటేశ్వర రావు సార్ కు ఫోన్ చేస్తే గుండంలో కొబ్బరికాయ వేస్తాను బాగుంటుంది లే అన్నారు. అప్పటి నుండీ క్రమంగా సర్దుకుని ఒక నెలలో పూర్తిగా తగ్గిపోయింది. అలానే మరోసారి నీటిలో ఎలుక చనిపోతే తెలియక ఆ నీటిని త్రాగడం వల్ల టైఫాయిడ్ జ్వరం వచ్చి వేంకటేశ్వర రావు పిల్లవాడికి చాలా అనారోగ్యమైంది. మరలా ధునిలో కొబ్బరికాయ వేయడం, రోజూ తీర్థం, విబూది స్వీకరించటం వల్ల ఆ పిల్లవాడు త్వరగా కోలుకున్నాడు.

ఒకరోజు సాయి శివ తో సార్ మాట్లాడుతూ "ఉత్త పుణ్యానికి నాకు తలకాయ నొప్పి, జలుబు, కళ్లు ఎర్రబడటం పెట్టాడు స్వామి" అని నాలుగైదు సార్లు అన్నారు. శ్రీ సార్ కి అప్పుడు ఆరోగ్యం బాగోలేదు. సామాన్యంగా అలా అనారోగ్యం చేస్తే సార్ "ఆహార నియమం పాటించలేదు కాబట్టి స్వామి అలా చేశాడు" అంటారు. కానీ ఇలా చెప్పే సరికి అర్థం కాలేదు శివకి. శివ ఇంజనీరింగ్ చేసే పాలకొల్లుకి వెళ్ళాడు. ప్రతిరోజు అక్కడ కడుతున్న బిల్డింగ్ క్రింద పడుకునేవాడు. ఒకరోజు తెల్లవారేసరికి కారణం లేకుండా శివకి తలకాయ నొప్పి, జలుబు, కళ్ళు ఎర్రబడ్డాయి. ఆ బాధలు ఆ ఒక్క రోజు మాత్రమే ఉండి, ఏ మందూ అవసరం లేకుండా తెల్లవారేసరికి మటుమాయం అయిపోయినాయి. ఇలా వస్తుందని సార్ శివకి తెలియపరచి అతనికి అనారోగ్యం ఒక్కరోజు మాత్రమే ఉంచారు.

పాబోలు వేంకటేశ్వర రావు తన అమ్మగారిని పక్షవాతం నుండి సార్ కాపాడిన విధానం ఇలా చెపుతున్నారు :

నాకు పెళ్ళయి మొదటి పిల్లవాడు పుట్టిన తర్వాత మా అమ్మగారికి ఒంట్లో బాగోలేదు. నెల్లూరు డాక్టర్లు చెప్పినట్లు వైద్యానికి చెన్నై (అప్పట్లో మద్రాస్) కి తీసుకు వెళ్ళేవాడిని. ప్రతి పదిహేను రోజులకి చెన్నై వెళితే 50 వేల రూపాయల పరీక్షలు చేసేవారు. నేను ఒక్కడినే ఉండటం వలన అన్నీ నేను చూసుకోవాల్సి వచ్చేది. అంతేగాక ఒక్కొక్క సారి నిద్ర ఉండేది కాదు (కొన్ని కారణాల వల్ల నా అక్కల నుండి ఏ మాత్రం సహాయం అందేది కాదు. మా అమ్మకి, నా భార్య మధ్య సయోధ్య లేక నా భార్య సుమారు రెండు సంవత్సరాలు మా అత్తగారింట్లోనే ఉన్నది. అందువలన నేను ఒక్కడినే మా అమ్మగారికి సేవ చేసేవాడిని).

అలాంటి సమయంలో సార్ దగ్గరకి వారానికి ఒకసారి మా అమ్మను ఇద్దరి మనుష్యుల సహాయంతో తీసుకు వెళ్ళేవాడిని. సార్ ఒకసారి నా ముందర మా అమ్మగారి గురించి చెపుతూ "వాడికి నమ్మకముంటే గొలగమూడి తీసుకు వచ్చి ఉండమన్నారు". మా అమ్మ ఆరోగ్య పరిస్థితి బాగా విషమించింది. మద్రాసు డాక్టర్లు కామెర్లకు బదులు టి.బి.కి మందు ఇచ్చారు. మా అమ్మకు పక్షవాతం వచ్చింది. సుమారు 10 లక్షల రూపాయల దాకా అప్పు అయ్యింది. దిక్కు తెలియక స్థితిలో నేను సార్ ని ఆశ్రయించాను.

సార్ మద్రాస్ డాక్టర్ల మందు ఆపించి, మా అమ్మకు పచ్చ కామెర్లకు నాటు వైద్యం చేయించారు. చాల కొద్ది కాలంలో (రెండు వారాల లోపు) మా అమ్మకు ఆరోగ్యం బాగుపడింది (పక్షవాతం కూడా తగ్గింది). మా అమ్మ తనంత తానే వాకర్ సహాయంతో నడుచుకుంటూ స్వామి దర్శనం చేసుకోగలిగేది. స్వామి దర్శనం అయిన తరువాత సార్

దగ్గరకి వెళ్ళేది. స్వామి అన్నశాల ప్రక్కన ఉన్న రోడ్డులో ఉన్న కట్టెల వెంకయ్య గారి ఇంట్లో అద్దెకున్నాము. రాత్రి పూట చీకటిగా ఉండటం వల్ల ఎక్కువ మంది ఉచ్చలు పోసేవారు. అలా మా అమ్మ స్వామి దర్శనానికి వెళుతుంటే చూసారు. తర్వాత రోజు మట్టి తెప్పించి ఆ ఉచ్చలు పోసినంత వరకు నా చేత వేయించి మా అమ్మ స్వామి దర్శనం చేసుకోవటానికి ఏ ఇబ్బంది లేకుండా చేసారు.

## సర్వమూ తెలిసిన సార్

ఒకరోజు బ్రహ్మం గారి మఠంలో సార్ సాయి సుబ్రహ్మణ్యం తో మాట్లాడుతూ నాంపల్లి బాబా గారి దగ్గర పూజారిగా ఉన్న రాజు గారికి ఉత్తరం వ్రాయాలని చెప్పారు. ఇంటికి వెళ్ళిన తర్వాత సార్ ఉత్తరం వ్రాసారు. ఆ ఉత్తరంలో "నువ్వు కానీ నేను కానీ ఎంత కాలం ఉంటామో తెలియదు. బాబా భక్తుల అనుభవాలు సేకరించు" అని రాజు గారికి పంపారు. ఒక వారం తర్వాత రాజు గారి నుండి వచ్చిన ఉత్తరంలో 'నాంపల్లి బాబా గారు సమాధి అయ్యారు' అని తెలిసింది. తర్వాత రోజు బ్రహ్మంగారి మఠంలో సత్సంగం చేస్తున్న సార్ ప్రక్కనే ఉన్న సాయి సుబ్రహ్మణ్యం వంక చూసి కళ్ళు ఎగరేసారు. దానితో సార్ కి భవిష్యత్తులో జరిగే ప్రతి విషయం తెలుస్తుందని సాయి సుబ్రహ్మణ్యం కి తెలిసింది. సార్ త్రికాలజ్ఞులు!

2012 ఆగస్టు 25 వ తారీకు సాయంత్రం సమయంలో 20 మంది భక్తులు గొలగమూడిలోని శ్రీ సాయి మాస్టర్ నిలయంలో ఉన్నారు. ప్రతి సంవత్సరం శ్రీ వెంకయ్య స్వామి ఆరాధనకు శ్రీ సాయి మాస్టర్ నిలయంలో ఆగస్టు 23,24 తేదీల నాడు మూడు పూటల భక్తులకు అన్న ప్రసాదము ఉన్నుంది. ఆగస్టు 25 వ తారీఖు ఉదయం ఫలహారం ఉంటుంది. ప్రతి సంవత్సరం లాగానే ఆ రోజు ఉదయము ఫలహారం కింద ఉప్మా చేయాలని అనుకుని ఎంతమందికి వండాలి అని సార్ ని అడిగారు దమ్మపేట నాగేశ్వరరావు గారు. సారు 10 కేజీలు ఉండమన్నారు. ఉన్నది 20 మంది కదా ఒకటి గాని రెండు కేజీలు సరిపోతుంది అని నాగమణి గారు రెండు కేజీలు ఉప్మా చేస్తే చాలామంది భక్తులు వచ్చారు. వారందరికీ ప్రసాదం పెట్టినట్లు కొంచెం పెట్టారు. తర్వాత మరలా పది కేజీల ఉప్మా చేస్తే మొత్తం అయిపోయింది. సార్ కి ఎంతమంది వచ్చేది తెలుసు. శ్రీ సార్ సర్వము తెలిసిన త్రికాలజ్ఞులు.

ఒకసారి ప్రసాద్ విజయవాడ నుండి గొలగమూడి వస్తూంటే సార్ ఫోన్ చేసి ఒక స్వామి లీల ఏ పుస్తకంలో ఉంది అని అడిగారు. ప్రసాద్ చెప్పలేక పోయాడు. ఆ క్షణం నుండి గొలగమూడి వెళ్ళే దాకా స్వామి స్మరణతో సమయాన్ని సద్వినియోగం చేసుకోగలిగాడు.

సార్ ఫోన్ చేసే దాకా స్వామి స్మరణ లేదు. సర్వజ్ఞులైన సార్ ప్రసాద్ కి ఫోన్ చేసి సద్గురు దర్శనానికి నామస్మరణతో రావాలని చెప్పకనే చెపుతూ ఆ విధంగా దర్శనానికి రప్పించుకున్నారు.

ప్రసాద్ కి పెళ్ళయిన తర్వాత సుమారు రెండు నెలలకు సార్ ప్రసాద్ తో "స్వామి గురించి చిన్న పుస్తకాలలో ఉన్న ప్రతి లీలను ఒకటి రెండు వాక్యాలతో వ్రాసి పెట్టుకుంటే ఎవరైనా ఏదైనా లీల చెపితే ఆ లీల గ్రంధస్థం చేసామో లేదో తెలుస్తుంది" అని చెప్పారు. స్వామి లీలలను ప్రసాద్ ఒకటి, రెండు వాక్యాలలో వ్రాస్తూ ఉండటం వలన అతని మనస్సు అంతా స్వామి మీదే లగ్నం అయ్యింది. ఎవరికీ ఏమి చేయిస్తే మనస్సు భగవంతుని మీద లగ్నమౌతుందో సార్ కి తెలుసు!

సాయి సుబ్రహ్మణ్యం హాస్పిటలైజ్ అయినప్పుడు అచ్చటి ఆహారము మరియు ఇతర పరిస్థితుల వల్ల అతనికి సరిగా రాత్రి నిద్ర వుండేది కాదు. అంతేగాకుండా అప్పటి వరకు గొలగమూడి లో సార్ సాంగత్యంలో వుండే స్మరణ కూడా జరిగేది కాదు. ఇలా ఉండగా రెండవ రోజు శ్రీ సార్ ఫోన్ చేసి సాయి వాళ్ళ అమ్మ గారితో "అమ్మ! మీరు హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యిన తరువాత ఇంటికి వెళ్ళేటప్పుడు ఒకసారి కార్ లో అయినా సాయి ని ఇక్కడకు తెసుకువచ్చి స్వామికి దండం పెట్టి వెళ్లి పొండి (కృతజ్ఞతగా)" అని చెప్పారు. శ్రీ సార్ మాటలలో ఏమి మహత్యం ఉందో కాని సాయి ఆలోచన అంతా శ్రీ సార్ స్వామి పై తిరిగి పోయింది. పరిస్థితులు కూడా అలానే మారిపోయాయి. అంతేగాకుండా సాయికి పాలు ఎక్కువ త్రాగటం వల్లనే నిద్ర పట్టటం లేదు అనే ఎరుక కలిగించారు. పగలు పడుకోబోతే ఒక డాక్టర్ వచ్చి పగలు పడుకుంటే రాత్రి నిద్ర ఎలా పడుతుంది అనటంతో పగలు అంతా సార్, స్వామి స్మరణలతో గడవటం వల్ల రాత్రి నిద్ర పట్టి త్వరగా కోలుకొని, తిరుగు ప్రయాణం లో 3 రోజులు సార్, స్వామి సన్నిధి లో గడపడం జరిగింది. శ్రీ సార్ సత్సంగం, హెచ్చరికల కారణంగా తరువాత నెల రోజులు దమ్మపేట లో రెస్ట్ తెసుకోవలసి వచ్చినా, ఆ నెల వ్యర్థ సంభాషణలతో (పరామర్శలతో) గడపక, స్వామి స్మరణలో గడిపేలా చేసారు. తరువాత గొలగమూడి వచ్చాక సార్ ఎంతో సంతోషంతో ఉత్సాహపరచి మరింత స్వామి సార్ పై సాయి మనసు నిలిచేలా చేసారు. ఇలా లౌకికంగా కష్ట కాలమే అయినా, వ్యర్ధ ఆలోచనలతో సంభాషణలతో అతి జాగ్రత్తల నెపంతో సార్ స్మరణ నుండి తొలగనీయక వారి కృప, సర్వ సమర్ధత, ప్రేమలతో నిరంతర స్మరణ ప్రదాత గా నిలిచారు.

అలానే సాయి PhD చదివే టప్పుడు ఎన్నో భయాలను, అపోహలను తొలగించి, వారి సన్నిధికి రప్పించుకుంటూ, ఆరోగ్యం ప్రసాదిస్తూ, చదువులో ఏమాత్రం వెనకబడకుండా ఆత్మ స్థైర్యాన్ని ప్రసాదిస్తూ నిరంతర స్మరణ తో ఎన్నో దివ్యనుభవాలతో నడిపించారు.

సాయి పోస్ట్ డాక్టరేట్ కోసం France చదువుకు వెళ్ళినప్పుడు మరల మరపు వచ్చిన సన్నివేశంలో “నువ్వు అక్కడ చేసేవి నాకు తెలుస్తాయి” అన్న అనుభవములు ఇస్తూ, మరలా “నువ్వు అక్కడ చేసేవి నాకు ఎలా తెలుస్తాయి” అనే చురకలు వేస్తూ మరుపును తొలగించి నిరంతర స్మరణ వైపు నడిపించారు. నిరంతర స్మరణ ప్రదాత శ్రీ సార్!

హైమావతి (అమ్మలు) 2003 నుంచి నెలకు రెండు సార్లు రిజర్వేషన్ లేకుండా విజయవాడ - నెల్లూరు - విజయవాడ కి ప్రయాణం చేసేవారు. ఒకసారి ఆమె సార్ కి చెప్పి పినాకిని ఎక్స్ప్రెస్ లో విజయవాడకు బయలుదేరాలని రైల్వేస్టేషన్ కి వచ్చేసరికి ట్రైన్ ప్లాట్ఫారం మీద ఉంది. ఆమె టికెట్ తీసుకోకుండానే ట్రైన్ ఎక్కి విజయవాడలో దిగిన తర్వాత టికెట్ కలెక్టర్ కి టికెట్ డబ్బులు ఇచ్చారు. రెండు వారాల తర్వాత ఆమె సర్ దగ్గరకి వెళ్లినప్పుడు సర్ ఆమెతో "అక్కడ ఎందుకు డబ్బులు ఇచ్చావు, ఇక్కడ కదా డబ్బులు ఇవ్వాల్సింది" అని అన్నారు. అప్పుడు అర్థమైంది సార్ దయ వలన ఆరోజు ఆమె సకాలంలో వెళ్లగలిగింది అని.

సార్ "మాస్టర్ అంటే దైవం" అన్న పుస్తకం చాలా మందికి ఫ్రీగా ఇచ్చారు. ఆ పుస్తకం మీద ఖరీదు 15 రూపాయలు అని ఉంది. కొంతమంది హైమవతిని ఆ పుస్తకం కావాలని అడిగారు. ఆమె తరువాత వారం మరలా సార్ ని పుస్తకాలు అడిగింది. సార్ రెండు పుస్తకాలు మళ్ళీ ఫ్రీగా ఇచ్చారు. ఆమె మాత్రం హుండీలో 30 రూపాయలు వేసింది. ఆ విషయం ఆమె సార్ కి చెప్పలేదు. మళ్లీ తర్వాత ఇంకో ఇద్దరు అడిగారు . తరువాత వారం గొలగమూడి వెళ్ళినప్పుడు మళ్లీ రెండు పుస్తకాలు సార్ ని హైమవతి అడిగింది. సార్ ఫ్రీ గా ఇచ్చారు. 'సార్ డబ్బులు తీసుకోండి' అని హైమవతి అంటే వెంటనే సార్ “నువ్వు ఎలాగో హుండీలో వేస్తావు కదా” అన్నారు.

ఒకరోజు ఉదయం గొలగమూడి నుండి బయలుదేరేటప్పుడు సార్ హైమవతితో ఎలా వెళతావో ఏమిటో అన్నారు. హైమవతి వెళ్లాల్సిన ట్రైన్ వెళ్ళిపోయి మళ్లీ వేరే ట్రైన్ కోసం వెయిట్ చేసి ఈవినింగ్ కి ఇంటికి వెళ్లింది. విజయవాడ నుండి గొలగమూడి, గొలగమూడి నుండి విజయవాడకు అర్ధరాత్రి, అపరాత్రి ప్రయాణం చేసేది కానీ ఎప్పుడూ ఆమెకు చిన్న ఇబ్బంది కూడా కలగలేదు.

ఒకసారి ఒక తెలిసిన ఆవిడ హైమవతితో విజయవాడ నుండి గొలగమూడికి వస్తున్నారు. ఆమెతో హైమవతి 'నేను వచ్చేసరికి లేట్ అవుతుంది. అందువలన టికెట్ మీరు తీసుకోండి' అని చెప్పింది. ఆవిడకి ఆమె టికెట్ తీసుకోమన్నట్లు అర్ధమైంది. ఆమె అలానే ఆమె టికెట్ మాత్రమే తీసుకున్నారు. హైమవతి స్టేషన్ దగ్గరికి వెళ్ళేసరికి రెండు గంటల ఇరవై నిమిషాలు దాటింది. ఆవిడను టికెట్ అడిగితే ఆమె తీసుకోలేదన్నారు. కౌంటర్ దగ్గరికి వెళ్లి టికెట్ తీసుకొని మళ్ళీ ట్రైన్ ఎక్కేసరికి కనీసం 15 నిమిషాలు పడుతుంది. రెండు గంటల 30 నిమిషాలకు స్టార్ట్ అవుతుంది. అప్పుడు హైమవతి సార్ కి ఇలా చెప్పుకున్నది 'సార్! మీ ఇష్టం. నేను టెన్షన్ తట్టుకోలేక పోతున్నాను. టికెట్ కొనటానికి వెళుతున్నాను. మీరే దిక్కు' అని. చిత్రంగా ట్రైన్ బయలుదేర సమయం దాటి పదినిమిషాలు అయినా హైమవతి టికెట్ కొని ట్రైన్ ఎక్కిన తరువాత మాత్రమే ట్రైన్ కదిలింది. అది సార్ కృప అని హైమవతి నమ్ముతుంది.

విజయవాడ నుండి మాస్టర్ గారి పుస్తకాలు, జ్ఞానేశ్వరి భగవద్గీత పుస్తకాలు సార్ హైమవతి చేత తెప్పించేవారు. ఒకసారి హైమవతి గొలగమూడి నుండి బయలుదేరి వెళుతున్నప్పుడు సార్ ఆమెతో "నువ్వు ఈసారి వచ్చేటప్పుడు ఏ పుస్తకాలు తీసుకు రావాలో ఉత్తరం వ్రాస్తాను" అన్నారు. కానీ శుక్రవారం మధ్యాహ్నం దాకా సార్ దగ్గర నుండి ఉత్తరం హైమవతికి రాలేదు. ఆమె ఆ రోజు సాయంత్రం 4 గంటలకు సార్ కి ఫోన్ చేద్దామనుకుని నిద్ర పోయింది. ఆమె నిద్ర లేచిన తర్వాత బాధపడి సాయిబాబాకు క్షమాపణ చెప్పుకున్నది. తర్వాత 10 నిమిషాలకు ఆమె అన్నయ్య ఫోన్ చేసి ఇంతకు ముందే సార్ ఫోన్ చేసి నేను తీసుకు రావలసిన పుస్తకాల లిస్ట్ చెప్పారు అని చెప్పాడు. ఆమె సాయిబాబాకు చెపితే సార్ వెంటనే ఫోన్ చేయటం బట్టి సాయిబాబా, సార్ ఒకటే అని అనిపించింది. అంతేగాకుండా ఆ విధంగా స్వామి పుస్తకాలు సార్ ఆమె చేత మోయించి ఆమె కర్మని క్షాళన చేశారని ఆమె విశ్వాసం.

శ్రీ సాయి మాస్టర్ సమ్మేళనం మందలపల్లిలో జరిగినప్పటి ప్రవచనాలు రికార్డు చేసిన టేప్ సార్ దగ్గరకి వస్తే అవి సార్ విన్నారు. హైమవతి వెళ్లినప్పుడు సార్ ఒక టేప్ ఇచ్చి "ఇందులో శ్రీ అనంత కృష్ణ గారు బాగా చెప్పారు. నువ్వు విను" అని చెప్పారు. శ్రీ అనంతకృష్ణ గారి ప్రవచనంలో "గురువు దగ్గర ఏదీ దాచకూడదు" అన్న విషయం ఆమెకు బాగా హత్తుకుంది. సార్ కి ముఖ్యమైన విషయాలు చెప్పలేదే అని ఆమెకు అనిపించి ఆ విషయాలను వివరిస్తూ ఆమె ఉత్తరం వ్రాసింది. తరువాత వారం సార్ ఆమె లెటర్ దగ్గర పెట్టుకుని సార్ ఇంట్లోని దేవుడి గదిలో కూర్చో పెట్టుకుని ఆమె ఏమి

చేయాలో చెప్పారు. ఆమెకు సార్ గురువని ఆయనే చెప్పకనే చెప్పారు. అంతేగాకుండా గురువు దగ్గర ఎలా ప్రవర్తించాలో సారే చేయించారు.

పెళ్లికి ముందర సార్ హైమవతికి చెప్పిన మాట "స్వామి చెప్పినట్లు చేస్తే పెళ్లి తరువాత కూడా ఏమైనా ఇబ్బందులు వస్తే ఆయనే సారి చేస్తారు". సార్ ఆమోదించిన సంబంధం ప్రకారం ఆమెకు పెళ్లి అయ్యింది. అలానే పెళ్లి తరువాత కొన్ని ఇబ్బందులు వస్తే సారే సరిచేసి ఆమె కాపురాన్ని ఆనందంగా ఉంచారు.

హైమవతి పెళ్లిలో (ఆదివారం రాత్రి 11 గంటలకు ముహూర్తం) తలంబ్రాలు, మంగళ సూత్రం కనపడకుండా పోయాయి. ఆమె తల్లిదండ్రులు, మిగిలినవారు  చాలా కంగారు పడ్డారు. ఆమె సార్ ను తలుచుకుంటున్న సందర్భంలో అవి కనపడి పెళ్లి సజావుగా జరిగింది. తర్వాత రోజు సార్ కి ఆమె అన్నయ్య ఫోన్ చేస్తే సార్ "పెళ్లి సజావుగా జరగాలని స్వామి ధునిలో నిన్న సాయంత్రం 4 గంటలకు సమర్పించాను. ముహూర్త సమయంలో స్వామి పటాల దగ్గర ప్రార్ధించాను" అని చెప్పారు.

హైమవతికి ఒక పాప, బాబు. పాప పుట్టే దాకా ఆమె ప్రతిరోజూ పారాయణ, ప్రదక్షిణలు చేసేది. తరువాత బద్ధకంతో ఆమె అవి చేసేది కాదు.  ఆమెకు పాప పుట్టిన తర్వాత సంవత్సరానికి మరలా గర్భం ధరించింది. బాబు పుట్టే సరికి ఆమె 106 కేజీలు ఉన్నాను. గొలగమూడికి వెళ్లినప్పుడు సార్ ఆమెను చూసి "నెత్తి మీద శని కూర్చొని ఉన్నాడు. పారాయణ, ప్రదక్షిణలు చేసి స్వామిని మెప్పించాలి" అని చెప్పి శ్రీ గురు చరిత్ర, శ్రీ సాయి లీలామృతం, అవధూత లీల గ్రంధాలు ఇచ్చారు. అంతేగాకుండా ఆమెను నూనె తినవద్దని చెప్పారు. ఆమె సార్ చెప్పినట్లు పాటిస్తే ఒక సంవత్సరంలో ఆమె బరువు106 కేజీల నుండి 59 కేజీలకు వచ్చింది. ఆమె ఇంట్లో వాళ్ళు జాతకం చూపిస్తే అప్పుడు ఆమెకు ఏలినాటి శని నడుస్తోంది అని చెప్పారు. సార్ కి ఆమెను చూడంగానే ఏలినాటి శని విషయం ఎలా తెలిసింది? తరువాత సార్ దగ్గరకు వచ్చినప్పుడు సార్ అప్పటిదాకా ఆమె చేస్తున్న పారాయణ, ప్రదక్షిణలకు సంతసించి "స్వామే నిన్ను కరెక్ట్ (సెట్ రైట్) చేయటానికి ఏలినాటి శనిని నీ నెత్తి మీద పెట్టాడు" అని అన్నారు. చాలా చిత్రంగా ఆమె 106 కేజీలు ఉన్నప్పుడు ఏనాడూ బి.పి. లేదు. డాక్టర్ కూడా చాలా ఆశ్చర్యపోయేది.

హైమవతి సార్ కి రెగ్యులర్ గా ఫోన్ చేసేది. ఒకసారి ఆమె ఫోన్ చేసినప్పుడు సార్ ఒక విషయం చెప్పి దీనిని మీ ఆయనకు చెప్పు, దానిని వ్రాసుకో అన్నారు. ఆమె 'సార్! పెన్ తెచ్చుకుంటాను. ప్లీజ్ సార్' అంటే సార్ "సరే!  తెచ్చుకో" అన్నారు. ఆమెకు ఇంట్లో పెన్ కనపడక చాక్ పీస్ తెచ్చి చెప్పండి సార్ అంటూ భూమి మీద వ్రాస్తున్నది.

సార్ “భూమి మీద వ్రాసుకో” అన్నారు. సార్ మనకు కనబడే మామూలు మనిషి కాదు ఆయన అంతటా ఉన్న పరబ్రహ్మమే! లేకపోతే హైదరాబాద్ లో ఇంట్లో చేస్తున్న పని గొలగమూడిలో ఉన్న సార్ కి ఎలా తెలుస్తోంది?

శివరత్నం (శివన్న) పిన్ని కూతురు సునీత. నెల్లూరులో 2004 నుండి 2007లో డిగ్రీ చేస్తున్న సమయంలో శివన్న గొలగమూడిలో ఉండటం వల్ల సునీత నెలకొకసారి గొలగమూడి వచ్చి స్వామి దర్శనం చేసుకుంటూ ఉండేదాన్ని. అప్పుడు శ్రీ సుబ్బరామయ్య సారు ఆమెతో "నువ్వు ప్రతి వారం స్వామి దర్శనానికి రావాలి. నీవు రావడానికి ఆరు రూపాయలు, పోవడానికి ఆరు రూపాయలు, ఒక మూడు రూపాయలు తో స్వామికి అరటి పండ్లు కానీ ఏదైనా స్వామి కోసం సమర్పించు. మొత్తం 15 రూపాయలతో స్వామి దర్శనానికి రా" అని చెప్పారు. ఆమె అలానే చేసేది. డిగ్రీలో వచ్చిన సమ్మర్ హాలిడేస్ లో సునీత గొలగమూడి లో సాయి మాస్టర్ నిలయం లో ఉన్నది. సునీత ఆశ్రమంలో ఏదైనా పని ఉంటే ఆ పని చేస్తూ ఉండేది. ఒకరోజు సునీతతో సార్ "నీ కష్టార్జితం ఎక్కడికి పోదు" అని అన్నారు. 2007లో డిగ్రీ అయిన తర్వాత ఐదు నెలలు సునీతకు “సాయి మాస్టర్ నిలయం” ఆశ్రమంలో ఉండగలిగే అవకాశం కలిగింది. ఒకసారి సార్ డీకేడబ్ల్యూ కాలేజ్ లో జాబ్ ఓపెనింగ్స్ ఉన్నాయని చెప్పారు. అక్కడ సునీత ఒకటిన్నర సంవత్సరం ఉద్యోగం చేసింది. ఉద్యోగం చేస్తూ సునీత సార్ దగ్గరికి వస్తూ ఉండేది. సార్ ఆమెతో BEd చేయమని చెప్పారు. ఒకరోజు సార్ ఆమెతో "నీ పనులు నీవే చేసుకోవాలి. హైదరాబాద్ వెళ్లి రావాలన్నా నీవొక్కదానివే వెళ్ళి రావాలి" అని అన్నారు. అలానే సునీత B Edలో చేరింది. తర్వాత హాస్టల్ లో ఉండాల్సి వచ్చింది. హాస్టల్ ఫీజు సునీత మొదటి రెండు నెలలు కట్టిన తర్వాత, ఆర్థిక స్థోమత లేకుంటే హాస్టల్ ఫీజు సార్ కట్టారు. ఆ సమయంలో సునీత నూనె లేకుండా ఆహారం తింటున్నది. హాస్టల్ లో ప్రత్యేకంగా నూనె లేకుండా చేయడం అంటే చాలా కష్టం. అందువల్ల సునీత ఈ విషయం సార్ కి చెప్పింది. సారు "హాస్టల్ లో నూనె లేకుండా వండమను. వాళ్ళు వండుతారు" అని చెప్పారు. అదేమీ చిత్రమో సార్ చెప్పిన మాట చెప్తే జాగ్రత్తగా హాస్టల్ వాళ్లు వంటలలో నూనె లేకుండా సునీతకు తీసి ప్రక్కన పెట్టిన తర్వాత మిగిలిన వాళ్లకి ఆయిల్ వేసి వండేవాళ్ళు. అంత జాగ్రత్తగా చేయడం అనేది సార్ యొక్క కృప. ఇట్టి చిత్రమైన అనుభవాలతో మనం నియమ పాలన చేయదలిస్తే “విశ్వ ప్రేరణాధికారి” గా దానిని సుగమం చేస్తారని, స్వామి, సార్ సన్నిధిలో వెచ్చించిన కష్టార్జితం కాని, సమయం కానీ మన జీవనోపాధికి, మనకు శ్రీ రామ రక్ష అని గుర్తింప చేసారు.

సునీత ఒకసారి నెల్లూరు నుండి గొలగమూడి కి వస్తూ ఆటో లో ఎక్కింది. సునీత ఒక్కతే ఉంది. ఆమె నాంపల్లి బాబా పుస్తకాన్ని చదువుకుంటూ ఉన్నది. మధ్య దారిలో సునీతకు

భయమేసి ఆటో దిగి పోదామనుకున్నా కానీ దిగలేదు. గొలగమూడి వచ్చిన తర్వాత సునీత చెప్పకుండానే సార్ "ఆటో దిగుదామనుకుంటే దిగకుండా ఏం చేశావు, అయినా ఎందుకంత భయపడ్డావు?" అని సునీతతో అన్నారు. అంటే సునీత నెల్లూరులో బయలుదేరి గొలగమూడి వచ్చేదాకా ఆమె మనసులో వచ్చిన ఆలోచనలు కూడా తెలుసు అని తెలిసింది. అమ్మగారు (సార్ ధర్మ పత్ని) ఏం జరిగింది అని చెప్పి అడిగి విషయం తెలుసుకొని "ఈ కాలంలో పిల్లలు సరిగా ఉండటం లేదు. అందువల్ల నువ్వు ఒక్కదానివే ప్రయాణం చెయ్యకు. ఎవరైనా ఉంటేనే ప్రయాణం చెయ్యి" అని చెప్పారు. అమ్మగారు, సారు ఎంతో ప్రేమతో ముఖ్యమైన సలహాలు ఇచ్చేవారు. సర్వజ్ఞులు అయిన శ్రీ సార్ ముందే తగిన సూచనలు, ధైర్యం ఇవ్వటమే కాక, సర్వవ్యాపి గా నిరంతరం మనతోనే ఉన్నారు అని ఈ అనుభవం తెలుపుతోంది.

ఒకసారి సునీత ఫ్రెండు షాపింగ్ చేద్దాము అని సునీతను రమ్మంది. సునీత 'గొలగమూడి వెళ్ళాలి, రాలేను' అని గొలగమూడి వచ్చేసింది. సార్ సత్సంగంలో సునీత ఏమి చెప్పకుండానే "**కొంతమంది షాపింగ్ చేయమని అడుగుతారు. వెళ్తే మనను మంచి వాళ్ళు అంటారు. లేకపోతే మనం చెడ్డవాళ్ళము అంటారు. కానీ షాపింగ్ లో టైం వేస్ట్ చేయకుండా స్వామి దగ్గరికి వస్తే అది చాలా పుణ్యం. అలా ఉండాలి**" అని చెప్పి చెప్పటం వల్ల సునీతకు సార్ కి అన్ని విషయాలు తెలుస్తాయి అని అర్థమైంది. ఇలా సర్వజ్ఞులై మన ప్రతి మంచి, చెడులు చూస్తూ సన్మార్గంలో మన బుద్ధిని ప్రేరేపించి నడిపించే దైవ స్వరూపులు శ్రీ సార్.

సునీత తమ్ముడు అమర్ కు చిన్నప్పటి నుంచి కూడా అనవసరంగా కోపం వస్తుంది చేతిలో ఏది ఉంటే దాన్ని విసిరివేయడం, పగలగొట్టడం చేసేవాడు. అలాంటి సందర్భాలలో ఫిట్స్ కూడా వచ్చేవి. ఒకసారి గొలగమూడి కి వచ్చినప్పుడు సార్ సత్సంగంలో ఉన్నారు. సత్సంగం అయిన తర్వాత అమర్ కి అలానే కోపం వచ్చి, తరువాత ఫిట్స్ వచ్చి పడిపోయాడు. సార్ అతన్ని చూసి వెంకయ్య స్వామి దగ్గరికి వెళ్లి ఒక అరగంట దగ్గర ఉండమని చెప్పారు. వారు అలానే చేశారు. అంతే అప్పటినుంచి అమర్ కి ఆ విపరీతమైన కోపం పోయింది. అంతేగాకుండా అతనికి fits కూడా మరెన్నడూ రాలేదు.

సాయి సుబ్రహ్మణ్యం సార్ దగ్గర ఉన్నప్పుడు ఒకరోజు సార్ బిస్కెట్ ఇస్తే అది సాయి బయటపెట్టాడు రెండోసారి మరల సార్ ఇచ్చి "ఇది కుక్కకు కాదు" అనటం ద్వారా నువ్వు

ఇంతకు ముందు పెట్టింది ఏం చేసావో నాకు తెలుసు, రెండవది అతనిని తినమని చెప్పడం జరిగింది.

ఒకసారి పాకలపాటి గురువుగారి చరిత్ర విశేషాలను సాయి సుబ్రహ్మణ్యంని సార్ వ్రాయమన్నారు. వ్రాసిన తర్వాత వ్రాయటం అయిపోయింది అని చెబితే సార్ అయిపోయిందా? అని ప్రశ్నార్ధకంగా అడిగారు. అప్పుడు సాయి వెళ్లి చూసుకుంటే ఇంకా పూర్తి కాలేదని తెలిసి, పూర్తి చేయాల్సిన పని చేసి సార్ దగ్గరకు వెళ్లి పూర్తి అయింది అని చెప్పాడు. అప్పుడు సార్ రైట్ అని చెప్పి అన్నారు. ఈ విషయం ఎంతో చిన్నదిగా ఉన్నా సార్ కి అన్ని విషయాలు తెలుస్తాయి. అక్కడ చరిత్ర విశేషాలు పూర్తిగా వ్రాశారో లేదో అనేది కూడా తెలుస్తుందని చెప్పడమే కాకుండా సాయి చేత మిగిలిపోయిన చరిత్ర విశేషాలు కూడా వ్రాయించారు.

రవికుమార్ గారి స్నేహితుడు నాగ దత్త శ్రీనివాస్. అతను రవి కుమార్ గారి సలహా మీద గొలగమూడి కి వచ్చి స్వామి దర్శనం చేసుకుని స్వామికి 'శ్రీ సుబ్బరామయ్య సార్ దర్శన, మాట్లాడే అవకాశం కల్పించమని' విన్నవించుకున్నాడు. నాగ శ్రీనివాస్ సార్ దగ్గరికి వెళ్ళినప్పుడు సార్ అతనితో ఐదు గంటల సేపు ఏ అంతరాయం లేకుండా మాట్లాడారు. ఇదంతా కూడా వెంకయ్య స్వామి చెప్పుకోవటం వలన జరిగింది అని నమ్ముతాడు.

6 ఫిబ్రవరి 2010 న శేషుకృష్ణ 'గత ఒక సంవత్సరం నుండి ప్రతి వీకెండ్ చెన్నై నుండి గొలగమూడి వెళుతున్నాము కదా, ఈ ఒక్క శనివారం ఇక్కడే ఉందాం లే' అని విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆరోజు రాత్రి శేషుకృష్ణ కలలో సార్ కనబడి "నువ్వు రా! మనకి ఇక్కడ పని ఉంది" అని చెప్పారు. శేషుకృష్ణ మనసులోని సందేహానికి రెస్పాన్స్ ఇచ్చారు.

2012 జనవరి రెండో వారం లో అఖండ దీపం లోకి నూనె అయిపో వచ్చింది. అమ్మగారు వెంకటసుబ్బయ్య దగ్గర నుండి తీసుకు రమ్మని పాబోలు వెంకటేశ్వర్లుకు చెప్పారు. వెంకట సుబ్బయ్య 'సంక్రాంతికి అన్ని సామాన్లు తీసుకు వచ్చాము. ఒక వారం పడుతుంది' అని అన్నారు. పాబోలు వెంకటేశ్వర్లు నెల్లూరు వెళ్తానని అంటే నిద్ర పోతున్నట్లున్న సార్ 'ఆ నూనె డబ్బాలు బోర్లా పెట్టి వచ్చిన నూనెను ఉపయోగించండి. బుధవారంకి తీసుకు వస్తాడులే" అన్నారు. డబ్బాలు బోర్లా పెడితే అర కిలో నూనె వచ్చింది. బుధవారం వెంకటసుబ్బయ్య నూనె తీసుకు వచ్చి పెట్టాడు.

హైదరాబాదులో ప్రింట్ అయిన ఆరతి పుస్తకాలు నెల్లూరు వచ్చి ఉన్నాయి. నెల్లూరు నుండి గొలగమూడి కి పుస్తకాలు తీసుకురమ్మని ఆటోడ్రైవర్ కోదండం కి పాబోలు

వెంకటేశ్వర్లు డబ్బులు ఇచ్చాడు. కొన్ని రోజులైనా కోదండం పుస్తకాలు తీసుకురాలేదు. సార్ కి చెప్పి తీసుకు వద్దామని అడిగితే సార్ "ఏం పర్లేదు. ఎల్లుండి తీసుకు వస్తాడు" అని అన్నారు. ఆటోడ్రైవర్ కోదండం రెండు రోజుల తర్వాత తనంత తానే పుస్తకాలు తీసుకువచ్చాడు.

## శ్రీ సుబ్బరామయ్య సర్ లెటర్స్

శ్రీ సుబ్బరామయ్య సర్ వివిధ భక్తులకు, వివిధ సందర్భాలలో వ్రాసిన ఈ లెటర్ ల ద్వారా చేసిన అమూల్య సూచనలు మనకు అందరికి కష్టాలలో శ్రీ స్వామి పై, దైవంపై ఆధార పాడుటకు, సరి అయన రీతి జీవిత సంఘటనలను స్వీకరించి, తగువిధంగా మన భాద్యతలను నిర్వర్తించుటకు, స్వామి సేవగా మన జీవితాన్ని మలచుకొనుటకు, వారి ఆస్సిస్సులుకు పాత్రులయ్యే సత్ బుద్ధిని, జివితాచారణను కలిగి ఉండుటకు సహకరిస్తాయని ఇచ్చట పొందు పరచడమైనది.

ఈ లెటర్ లను ఈ క్రింది అంశాలుగా సమీకరించుచున్నాము.

1. సత్సంగం
2. కష్టాలు-అవగాహన
3. గురు సేవ- అవగాహన
4. సాధన-గురుకృప

### సత్సంగం యొక్క గొప్పతనం,ఎలా సద్వినియోగం చేసుకోలో శ్రీ సుబ్బరామయ్య సార్ లేఖలు

గొలగమూడి
24-09-1994

పూజ్య గురుబంధు శ్రీమతి G. లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. ఉభయకుశలోపరి. ముఖ్యంగా ఈ లెటర్ వ్రాయడం, మీరు మా ఇంటిలో పాడిన రెండు పాటలు దయచేసి క్యాసెట్ చేసి పంప మనవి. క్యాసెట్టు వెల ఎంతైతే అంత పంపుతాను. తప్పకుండా చేసి పంపుతారని విశ్వసిస్తున్నాను. Registered post లో పంప ప్రార్ధన.

మాస్టర్ గారితో జరిగిన సంభాషణలు మీలాంటి వారితో ఎడతెగకుండా చెప్పాలని ఉంటుంది. ఒక సన్నివేశంలో మాష్టరు గారు అంటారు, అనడమే కాకుండా పుస్తకంలో వ్రాశారు ఎక్కడైనది గుర్తురావడం లేదు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ఢగ్గాస్వామి

"అందరూ ముక్తి కెళ్ళాక చివరివారు నన్ను తనవెనుక రానిస్తే చాలు" అని. ఇదే మాటను వివేకానందుడు మరొక విధంగా అంటారు. "భారతదేశంలో ఒక్కరు ముక్తి చెందుతారంటే, వెయ్యి జన్మలైనా హీన జన్మ లెత్తుతాను (కుక్క, వగైరా). "తన స్వార్థం చూచుకోవడం ఎంత హీనము. ఇతరుల శ్రేయస్సు కొరకు పాటు పడ్డప్పుడు భగవంతుడెంత సంతోషిస్తాడు!". ఇందు మూలంగానే ఒక్క సంవత్సరం రోజులు నన్ను మా కలిచేడు గ్రామంలో శ్రీ రామాలయంలో రాత్రి ప్రతినిత్యం సాయిలీలామృతం చదువమని చెపుతూ వచ్చారు, శ్రీ స్వామి వారిని దర్శించమని చెప్పినట్లుగానే. కానీ నేనీ రెండు పనులు ఒక్క సంవత్సరం చేయకుండా మూర్ఖంగా ప్రవర్తించాను. అయితే ఆ కరుణామయుడు పట్టువీడని విక్రమాదిత్యుని వలె చివరకు ఎందుకు చదువవు? నీకు ఇబ్బంది ఏమిటి ? అని నిలదీశారు. అప్పుడు నా ఇబ్బంది చెప్పక తప్పలేదు.

ఏమిటి: శ్రీ రామాలయంలో పుస్తకం పట్టుకొని కూర్చున్నది మొదలు, కొంటెవారు ఏవో ప్రశ్నిస్తారు. వారికి నేను చెప్పే సమాధానాలు చాలవు - వారికి నాకు వాదన వస్తుంది. ఇంట్లో చదువుకుంటే ఆ బాధ లేదు కదా !
మాష్టరుగారు: ఓస్, దీనికా ఇన్ని రోజులు జాప్యం చేశావు. ఎవరే ప్రశ్న లేపినా వెంటనే నీవు ఎదురు ప్రశ్న వెయ్యి.
ఏమని: నీవు హృదయపూర్వకంగా అడుగుతున్నావా, ఆ ప్రశ్న?
వారు అవునంటే వెంటనే సాయిలీలామృతం గ్రంధం వారి చేతికిచ్చి, నీ ప్రశ్నకిందులో సమాధానముంది. మొదటినుండి చివరివరకు చదువు తెలుస్తుందని చెప్పు. అలా చదివి కూడా ఇంకా ప్రశ్నిస్తుంటే ఛార్జీలు నేను భరిస్తాను, నాదగ్గరకు తీసుకురా. శ్రీ సాయిలీలామృతం అతడు పోగొట్టాడంటే నేను నీకు మరొకటిస్తాను. ఈ విధంగా నాచేత శ్రీ రామాలయంలో సత్సంగానికి నాంది పలికి, కలిచేడులో శ్రీ సాయినాధుని మందిరాన్ని ప్రారంభించి ఎందరికో వెలుగు చూపుతున్నారు. ఆ మందిరంలో సాయి నిలువడం ఎందరికి అండ అయిందో చెప్పలేను.

నాలాగ మీరు ఒక్క సంవత్సరం వెనుకాడకుండా సత్సంగం చేస్తున్నారంటే మీరెంతో అదృష్టవంతులు. నిజంగా. సత్సంగానికి వెళ్ళాకనే నా అవగాహన, Attitude towards others and the world మారింది. గనుక మన సత్సంగం మన పురోభివృద్ధికే గాక సాటివారి కొరకు ఎంతగానో ఉపయోగపడుతుంది. నైమిశారణ్యములో మునులు ఎంతో మహా తపస్సులో ఉండి కూడా, నిత్యం మహనీయుల చరిత్ర పారాయణ, శ్రవణం

చేస్తూ ఉండినట్లు భాగవతంలోను, భారతంలోనూ తెలుస్తుంది. ఇలాంటి మహత్తరమైన సత్సంగం మనకిచ్చిన మాష్టరుగారి ఋణం ఎలా తీర్చుకోగలం.

వారు అన్నానికి జరుగని పరిస్థితిలో కూడా మననుండి ఏమి ఆశించారు? మీరెక్కడుంటే అక్కడ సత్సంగం చేయండి. అదే నాకు పదివేలన్నారు. కానీ డబ్బు ఇవ్వమని అడుగలేదు. గనుక శ్రీ మాష్టరు గారి కోరిక, ఆశయం పూర్తి చేస్తూ ఉన్నమీరు అదృష్టవంతులు.

మరొకరోజు నేను వారిని ఒంటరిగా మరొక మాట అడిగాను. సార్! ప్రపంచం తెలియకుండా ధ్యానం చేయడం నాకు ఎప్పుడు కుదురుతుంది అని. అందుకు వారన్నారు “అది మనకిప్పుడెందుకు. దానిని మనకెప్పుడివ్వాలో శ్రీ సాయినాధునకే తెలుసు. బండి రైలు track మీద ఉంటే ఎప్పుడైనా గమ్యం చేరుతుంది. తొందరెందుకు. ఒక పండు చెట్టునే పండితే ఎంత తీపిగా ఉంటుంది? అలాకాకుండా కాయకోసి పొగవేసి మాగ వేస్తే ఎంత తీపి ఉంటుంది? గనుక మనం క్రమంగా పండాలి. అంతేగానీ తొందరెందుకు. శ్రీ సాయినాధుని చేతిలో పడ్డాక ఇక మనకు కొదువేమిటి? తన కప్పచెప్పబడ్డ ప్రతి పైసాను భగవంతునికి వప్పచెప్పుతాను అని ప్రతిజ్ఞ పూనిన ఆ మహనీయునికి చెందిన మనకు భయమేమిటి”. దాంతో మరలా వారినెన్నడూ అడుగలేదు.

మాష్టరుగారు వివాహం చేసుకోనని గట్టిగా పట్టారు. కానీ ఋణానుబంధాలు తీరాలని, లేకుంటే ముక్తికి అడ్డమని సాయినాధుడు వారికి వివాహం చేశారు. అయినా వారి స్థితికి, సాధనకు వివాహం, కుటుంబం అడ్డువచ్చారా? ఎంతో మంది మిత్రులను ఉన్నతస్థితికి తీసుక వెళ్ళారు. సత్సంగమే లేకుంటే వారేమి చేయగలరు ఇతరులకు?

విద్యానగర్ లో వారు చేసిన ప్రార్ధన మహా అద్భుతమైనది గదా? "బాబా! నాకు సత్సంగమైనా ప్రసాదించు, లేక అది దొరికే చోటుకైనా నన్ను తీసుకవెళ్ళు" అని. అనతి కాలంలో వారి ప్రార్ధన మన్నించబడి ప్రపంచమంతా వారికి సత్సంగ మైంది. వారి గ్రంధాలు వెళ్ళిన దేశాలంతా వారికి సత్సంగాలే గదా. అట్టి మహద్భాగ్యం నాకు, మీకూ కల్గించిన శ్రీ మాస్టరుగారికి సాష్టాంగ దండ ప్రణామములర్పిస్తాను.

మీరు సత్సంగంలో ఎంతసేపైనా ఉండగలిగితే సరి. మీకు గృహనిర్వహణ ఒక డ్యూటీ. గనుక నాలాగ ఉండలేరను కుంటాను. కలిచేడులో ఒక్కొక్క రోజు ప్రశ్నలమూలంగా నేను సాయంత్రం 8 గం నుండి 1 గం వరకూ ఇంటికి వచ్చేది లేదు. మీరలా ఉండలేరు

గనుక, ప్రశ్నలకు వారంలో ఒకటి రెండు రోజులు కేటాయించుకొని మామూలు పారాయణ, భజన, ప్రసాద వినియోగం అయ్యాక ఒక గంట ప్రశ్నోత్తరములకు పెట్టుకుంటే చాలా బాగుంటుందని నా అభిప్రాయము. Discussion లేకుండా మనం అభివృద్ధి సాధించినా, అది చాలా స్వల్పం అవుతుందని మాష్టరుగారి అభిప్రాయం. అందుకే వారు ఎప్పుడు సత్సంగం చేసినా one way traffic గా లేకుండా ప్రశ్నలకు కూడా freedom ఇచ్చేవారు. మనం కూడా అలా చేసుకుంటే వారి అడుగుజాడల్లో నడచి, వారి ఆశయానికి మనవంతు కృషి చేసి మనం వారికి సంతోషం కలిగించగలమని ఆశిస్తున్నాను.

శ్రీ దర్గాస్వామి వారితో మీ అందరి అనుభవాలు విన్నాక, మీ మాష్టరుగారి సత్సంగ మెంత అభివృద్ధి సాధించిందో చూచి చాలా సంతోషమైనది. ఇంతకు ముందు నెల్లూరు నుండి ఒక గ్రూపు వెళ్ళి "ఆయన ఒక మామూలు వ్యక్తి" నని చెప్పారు. అది శ్రీ K.V. రంగారావు గారి మాటకు వ్యతిరేకముగా ఉంది. ఇప్పుడు మీ అనుభవాలు విన్నాక, ఆ స్వామి వారి సర్వజ్ఞత్వం, సర్వసమర్ధత్వం, సర్వవ్యాపకత్వం తెలియ వచ్చింది.

మీ సత్సంగమునకు శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా ఉండాలని శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తూ, మీ సత్ సంగీయులందరికీ నమస్కారములు చెల్లిస్తున్నాను. మీరందరూ శ్రీ దర్గాస్వామి వారి దర్శన భాగ్యము పొందారు. వారి ఆశీస్సులు మీకందరికీ ఉన్నాయి. అందునా మీది "మార్జాల కిశోర న్యాయము" ఎంత గొప్ప అదృష్టం గదా! ఓం సాయినాథాయ నమః

నమస్కారములతో
పె.సుబ్బరామయ్య

గొలగమూడి
09-09-1994

పూజ్య గురుబంధు శ్రీమతి లక్ష్మి గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. దమ్మపేట నుండిTontadu Rajakumar గారు లెటర్ వ్రాసారు.

అందులో మిమ్ములను కూడా ఉటంకించారు. తమరు అన్నం తిని పారాయణ చేస్తున్నట్లు వ్రాసారు. చాలా సంతోషము. మీరు నీలకంఠపురం దర్గాస్వామి వారి

దర్శనము చేసుకున్నట్లు వ్రాసారు. కానీ విశేషాలు వివరంగా వ్రాయండి. మీ అనుభవాలు (అచ్చట) మీ సత్ సంగీయుల అనుభవాలు విశదంగా వ్రాయవలసినది.

ఈమధ్య శ్రీ స్వామి వారి ప్రేరణతో నేను కోరకనే నా చేతికి The Supreme Master - 94 సం|| Edition - వచ్చింది. ఆ పుస్తకం షుమారు రెండు నెలల నుండి నా యొద్దనున్నా దానిని చదువలేదు. శ్రీ స్వామి వారెందుకో ఆ గ్రంథాన్ని ఆమూలాగ్రం చదివించారు. The Supreme Master అనే గ్రంథము శ్రీ అక్కల్ కోట - స్వామి సమర్థుల జీవిత చరిత్ర, ఇంగ్లీషులో వ్రాయబడిన గ్రంథము. అందులో చివరి Appendix: The Spiritual Tradition of Lord Datta మనందరము తప్పక చదవ వలసిన విషయములు చాలా ఉన్నాయి. అందులో 79 వ పేజి లో నామజపం, పూజ వగైరాను మన పారాయణ చేస్తుందట (ఏమిగా చేస్తుంది ?). This spiritual practice of studying and contemplating the lives of such perfect saints as Sri Swamy Smartha and the other five can not easily degenerate into a dead habit as it happens in the case of other methods of sadhana like chanting the divine name, ritual worship or hatha yoga. Reading అనకుండా studying అంటున్నారు. Contemplate అనే పదం వాడారు. ఈ పదానికి మననము, చింతన ఆలోచన అని అర్థము. ధ్యానము అనే అర్థము కూడా ఉన్నది. కానీ మనసును నిలపడము, ఆత్మ వైపు మళ్ళించడం మాత్రము ఇచ్చట అర్థం కాదు. గనుక మనము చదివి (చరిత్ర) ఎక్కువ మననము చేయాలి. మనలో మనము కానీ ఇతరులతో కానీ చర్చించాలి. ఇలా చేసేటప్పుడు ఆ మహనీయునిపై ఎనలేని ప్రేమ, గౌరవము, పూజ్యభావం ఏర్పడుతాయి. కేవలం పారాయణ కంటే ఈ పద్ధతి వలన మనలో ఎక్కువ మార్పు వస్తుందని నా పర్సనల్ అనుభవం. చర్చకు ఎవరూ లేకుంటే గోడతోనైనా చర్చించవచ్చు. మన ఆత్మలో వికాశము కలగడం ప్రధానము. ఈ గ్రంథము యొక్క 79 వ పేజీలో ఇంకా చెపుతారు - ఏమని - మన out look లో మార్పు రావాలని... మనం చేసే పఠన, శ్రవణ, మననాల ద్వారా తప్పక అది (అంటే out look లో మార్పు రావడం) సాధించబడుతుందని చెప్పారు.

మరొక సారి ఆ గ్రంథం తెప్పించి ఆ చివరి Appendix-I తప్పక చదవండి. ఒకతూరి కాదు వంటపట్టి నంతవరకు. మన చర్చతో అవతలి వానిలోని మార్పు ఎలా ఉందో చూడడం మరచిపోవాలి. మనలోని మార్పు మాత్రం మనకు అవసరం. గనుక దాన్ని గమనించి పెంపుచేసుకోవాలి. ఒకవేళ ఇంగ్లీషు కష్టంగా ఉంటే మాష్టరుగారిని చదివి చెప్పమనండి. వారికి తీరిక లేకుంటే మీరే ప్రయత్నించండి. అక్కల్ కోట స్వామి వారి

చరిత్ర కాదు ఇచ్చట ముఖ్యము... మాష్టర్ గారి అనాలిసిస్. మన సాధన - మనలోని మార్పు - ముందుకెలా పోవాలో మార్గము చూపుతున్నారు. శ్రీ దత్త మహరాజ్ మనకెప్పుడు ప్రసన్నులవుతారో చెపుతున్నారు.

మన పారాయణ ఒక dead spiritual practice గా degenerate కాకుండా చూచుకోమని కూడా ఒక వంక ధ్వనిస్తుంది.

"Be a begger in your own House" before you be fit yourself a fitting sadhana. మన daily life నే మన సాధనాఫీల్డ్ కావాలంటారు. మాష్టరుగారు శ్రీ సాయి చరిత్రలో ఎంత చక్కగా చెప్పారో చూడండి. "ఇతరులు శ్రీ గురువుగారికి చేసే సేవలో మనం జోక్యము కలిగించుకోరాదు". బాబాను కడుపు నొప్పి వచ్చినప్పుడు ఇటుకలు కాల్చి కాపడం పెట్టడం, పొట్ట పిసకడం దగ్గర చెపుతారు (మాష్టరుగారు).

మీ లెటరు కొరకు ఎదురుచూస్తూ

శ్రీ స్వామి సేవలో<br>పెసల సుబ్బరామయ్య

## కష్టాలు - అవగాహన

గొలగమూడి
25-11-1998

శ్రీమతి భవాని గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం. మీ స్నేహితురాలు కోరిన అఖండదీపం వత్తి ఈ కవరులో పంపుతున్నాను. ఆమెకు అందజేయవలసినది.

పూజ్యపాదులు ఆచార్య భరద్వాజగారు చెప్పిన మాట వేదవాక్కు. 'కష్టాలు అనుగ్రహానికి గుర్తు" ఈ మాట సదా గుర్తుంచుకోండి. మనం ఈ మాత్రమైనా భగవంతునికి సేవ చేయగలుగుతున్నామనేదే దేవుని యొక్క కృపకు గుర్తు. మీకంటే ధనవంతులు ఎందరో ఉన్నారు. వాళ్ళంతా కార్లలో, మోటర్ సైకిల్ పై తిరుగుతూ అసలీ నరజన్మ ఎందుకు వచ్చిందో తెలియని అంధజీవితాన్ని, విలాస జీవితాన్ని గడుపుతూ భగవంతుడు

మనకనుగ్రహించిన సర్వసంపదలనూ మాత్రమే కాక శారీరక శక్తులను కూడా వృధా చేయుచున్నారు.

మీరు సత్సంగం చక్కగా చేయండి. అది కేవలం మీ ఉన్నతి కొరకు భగవంతుడు అనుగ్రహించినదిగా హృదయ పూర్వకమైన ప్రేమతో భావించండి.

అచంచలమైన దీక్ష, బ్రహ్మచర్యము, జిహ్వాచాపల్య రాహిత్యము, ఎక్కువకాలం భగవత్ స్మరణలో గడపడం, అన్నం వండే దగ్గర నుండి ఇల్లు చిమ్మడం, బిడ్డలను పెంచడం, సర్వం ఆయన అనుగ్రహించిన ఆయన సేవలుగా భావించి ప్రేమతో చేస్తుండండి. ఇది నాకు కావాలి అని బాబాను అడుగకుండా ఉండడమే ఉత్తమమైన సాధన. నీ ఇష్టమొచ్చినట్లు నడిపించమని ప్రార్థించండి. ఆస్తిపాస్తులు బిడ్డల కెట్లు అని చింతించవద్దు.

మాకు మానాన్న గారు చిల్లిగవ్వ ఇవ్వలేదు. మానాన్నగారు ఉన్నన్ని రోజులూ మా అమ్మ నిత్యం వడ్లు దంచి మాకు వండి పెట్టేది. హరిజన వాడలో గంపలో తీసుకుపోయిన సామానులు అమ్మి తెచ్చిన వడ్లుదంచి మాకు అన్నం వండి పెట్టేది. మరి ఈనాడు ఇంత ప్రయోజకులమైనామంటే అది మా తల్లిదండ్రులు మాకిచ్చిన ఆస్తిపాస్తుల వలన వచ్చిందా? గనుక నీవు నీ బిడ్డల భవిష్యత్తు ఎట్లా, ఆస్థిపాస్తులు లేకుంటే అని చింతించవద్దు. వారికి మంచి సంస్కారాలు, చక్కని విద్యాబుద్ధులు నేర్పించు. నీ రెక్కల క్రింద పెంచి పెద్ద చెయ్యి. ఇతరులకు సహాయము చేసే బుద్ధిని వారికి ఉగ్గుపాలతో పెట్టిన విద్యగా చేస్తుండు. ఏ వస్తువును గాని, ధనమును గానీ వృధా చేయరాదనే సంస్కారము నేర్పు. ప్రతి వస్తువు భగవంతుడు సృష్టించినదే. అది మనచేతికి భగవంతుడు ఇచ్చింది తోటి మానవులకు, అది లేని వారికి అందించేదానికే కానీ, దానిని మితిమీరి అనుభవించేందుకు కాదనే విషయం వారికి బాగా నేర్పు. బాబా ఏమి చేశారు? తాను భిక్షతో జీవిస్తూ తన్నాశ్రయించు వారికి సర్వ సౌకర్యములను అమర్చేవాడు. అర్ధరాత్రి వచ్చిన అతిధులకు అన్నం పెట్టమని రాధాకృష్ణమాయి ఇంటికి పంపేవారు. ఎన్నో మిఠాయిలు, పండ్లు వస్తే బిడ్డలకు, భక్తులకి పెట్టేవారు. మనమూ అలాగే ఉండేందుకు ప్రయత్నించాలి. అందరినీ మంచి వసతి గృహములకు పంపి తాను మాత్రం పాడుబడ్డ మసీదులో ఉన్నారు. అది మనం నేర్చుకోవలసింది. ఇతరులకివ్వటంలో సంతోషం పొందాలి. అప్పుడు దైవకృప కల్గుతుంది.

చిన్నప్పుడు మా మేనత్త ఇచ్చిన కొత్త బట్టలు నేను హుందాగా ధరించి సంబరపడే వాడిని. మరి ఇప్పుడు కొత్త గుడ్డలే ఒకరికి ఇవ్వగలిగే స్థితిలో ఉన్నాను. ఇది మా తల్లిదండ్రులు నాకిచ్చిన ఆస్థి వల్లనా అమ్మా.

11 వ క్లాసు (S.S.L.C.) పాసై పది రూపాయలు తీసుకొని, మా తల్లి గారి ఆశీస్సులతో మద్రాసు వెళ్ళాను. ఆ 10 రూపాయలు రాను పోను చార్జీలకు సరిపోతాయి. మరి మద్రాసులో హాస్టల్ లో చేరేందుకు తిరగాలి. చార్జీలకు డబ్బులేదు, కాలినడకే. అన్నం అసలు లేదు. అలాంటి స్థితిలో నుండి ప్రస్తుత స్థితికి ఎదిగాను. అది కేవలం దైవకృపే. ఈ దైవకృప కి ఒకటే కారణమని నా నమ్మకం. చిన్ననాటి నుండి కూడా ఎందుకో తెలియని దైవభక్తి, గ్రామం లోని పాడుబడ్డ దేవాలయంలోని శ్రీరాముల విగ్రహానికి తోటి ప్రజలందరినీ తీసుకపోయి అభిషేకం చేసేది. అలాగే గ్రామ దేవతలకు చేసేది. సాయంకాలం గరుడగుమ్మం తీసుకొని ఇంటింటికి తిరిగి నూనె భిక్షమెత్తి దేవాలయంలో దీపాలు పెట్టేవాళ్ళము. మమ్మల్ని చూచి ఒక భజన బృందం తయారయింది.

మాకొక హరిజన టీచరు వచ్చాడు. నా పుస్తకాలు చూచి ఆయన మహా ఆశ్చర్యచకితుడైపోయారు. అసలు వాటిని ఎంత జాగ్రత్తగా వాడేవాడినో. ఆయనే నన్ను నెల్లూరులో చేరి చదవమని ప్రోత్సహించి మావాళ్ళు ఆర్థికంగా అశక్తులైతే, అన్నం తినకుండా నిరాహార దీక్ష చేయమని సలహా ఇచ్చాడు. అలా చేస్తే విధి లేక ఒకే సారి (5 వ తరగతి తరువాత) 7 వ తరగతిలో చేర్చారు. ఇదంతా ఎందుకంటే మనం చేసేదేమీ లేదు. అంతా దైవ ప్రేరితమే. మీరు చింతించవద్దు అని చెప్పేందుకే.

ఆశీస్సులతో
పె.సుబ్బరామయ్య

## గురు సేవ - అవగాహన

గొలగమూడి
26-04-2000

పూజ్య గురుబంధు శ్రీమతి K.భవానీ గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం.

మీరు అడిగినట్లు అవధూతలీల, బోధామృతం, స్వామి సన్నిధి, పి|| దైవం, స్వామి కృప 1157 Rs. పుస్తకాలు అశ్వారావుపేట క్రాంతి ట్రాన్స్ పోర్ట్ పై పంపుతున్నాను. లారీ

రసీదు ఇందు వెంట పంపుతున్నాను. ఆ రసీదు వెనుక మీరు సంతకం చేసి ఎవరిద్వారా పంపినా పుస్తకాలు వస్తాయి. అక్కడనుండి మీరు తెప్పించుకోండి. డబ్బు మీరు వచ్చేటప్పుడు తెచ్చినా సరే లేక శ్రీ స్వామి వారి ఆరాధనకు మనవాళ్ళు వస్తుంటే పంపినా పరవాలేదు. లేక బ్యాంకు ద్వారా పంపాలంటే D.D. కి 30 రూపాయలు కమీషన్, రిజిష్టరు పోస్టు ఖర్చు 20 రూపాయలు = ఈ యాభై రూపాయలు మిగిలిపోతాయి. నెల్లూరులో ఏ బ్యాంకుకైనా పెసల సుబ్బరామయ్య అనే పేరుతో D.D. తీసి D.D. ని అకౌంట్ పేయీ ముద్ర వేయించి గానీ, క్రాస్ చేసి కాని పంపాలి. ఈ గొడవలు లేకుండా బోలెడుమంది వస్తుంటారు. నమ్మకస్తులైన మన వాళ్ళద్వారా పంపితే సరి.

1. శ్రీ మాష్టారి ఆరాధన చక్కగా జరిగినందుకు చాల సంతోషము. నాకు వ్రాయకుంటే ఏమీ పరవాలేదు. ఈ అన్నదానాలలో ముఖ్యంగా అందరూ గమనించి ఆచరించవలసినదొక ముఖ్యమైన విషయమున్నది.

అందరూ కలసి మెలసి, స్నేహభావంతో, ప్రేమతో ఒకే కుటుంబంగా, ఐకమత్యముగా, సుహృద్భావంతో జీవించటం అనే అలవాటు నేర్పడమే సాయి సంకల్పము. అందుకే ఇలాంటి సామూహిక కార్యక్రమాలు, ఉత్సవాలు, తిరునాళ్ళ వంటివి ఏర్పాటు చేసేవారు. కానీ నేడు ఈ మహత్తరమైన సాయి భావాన్ని మరుగుపరచి అన్నదానం, తిరునాళ్ళు, ఊరేగింపు గొప్పగానే చేస్తారు... కానీ అంతఃకలహములు, పార్టీలు, ముఖాలు, బేధభావాలు ఎక్కవై పోతున్నాయి.

అన్నదానాలలో సాయి ఆశించిన ప్రేమభావం పూర్తిగా లోపించి బంధుప్రీతి, గొప్పవారు, బీదవారు అనే బేధభావము చోటు చేసుకుంటుంది. నాకు తెలిసిన కొన్ని చోట్ల సరైన గుడ్డలు లేక, తలకు సరైన సంస్కారము (చమురు దువ్వడం వగైరా) లేక ఉండే దీన జనులను సపరేట్గా ఒక పంక్తిలో కుర్చోపెట్టడం వారికి వడ్డించే పదార్థములు సాంబారు అన్నము మాత్రమే - మిగిలిన నైవేద్యాలు, పాయసాలు, స్వీట్సు అన్నీ సరైన గుడ్డలు ధరించి వచ్చినవారికి, మన బంధువులకు, ఎక్కువ విరాళాలిచ్చిన వారికే వడ్డిస్తారు. వీళ్ళందరికీ ఇంటికి తీసుకుపొమ్మని పొట్లాలు కట్టిస్తారు. నిజంగా అన్నార్తులై తినాలని ఆపేక్ష గలిగి, తినగలిగిన, జీర్ణించుకోగలిగిన బీదలకు చాలా స్వల్పంగా తీపి పదార్థాలు విస్తరకు రాస్తారు. ఇలాంటి చర్యలు చేసి బాబాగారికి మనస్తాపము కలిగించే కంటే అలాంటి పనులు చేయకుండా ఉండడం మంచిది కదా.

ఇండ్లకు గౌరవానికి పంపే పొట్లాలు వాళ్ళు తినలేరు. వాళ్లకి షుగర్, B.P. (బి.పి.) లు ఉంటాయి. ఆ పొట్లాలన్నీ శునకాల రూపాలలో ఉన్న సాయి ఆరగిస్తారు. ఇక్కడ అన్న సంతర్పణకు మానవ రూపంలో ఉన్న సాయిని తిరస్కరించి ఇండ్లలోని శునక రూపాలలోని సాయికి పెడితే సాయి సంతోషిస్తారా. ఇవే గాక, ఇలా జరగాలంటే ఎట్లా, ఇలాగే జరగాలని వాదులు, పోటీలు, కీచులాటలు. ఇలాంటి వాటికి నిలయాలయ్యే ఈ అన్నదానాల కంటే, చేయకుండా ఉన్నా ఉత్తమ మనిపిస్తుంది.

ఇవి తలెత్తకుండా, ఐక్యత, ప్రేమ, సుహృద్భావము పెంపొందేటట్లు ప్రతివారూ చేసుకోవాలి. అది పెంపొందించుకునేందుకే ఈ కార్యక్రమాలు. అంతేగానీ ఇంత పెద్ద విశ్వాన్ని సృష్టించి ఎన్నో అనంత కోట్ల జీవులను పోషించే పరమాత్మ ఉండగా మనమెంతటివారము అన్నదానాలు చేసి జీవుల ఆకలి తీర్చేందుకు.

2. మీరు ఎప్పుడూ కూడా పొరపాటున కూడా భావించరాని మాట "సర్వజ్ఞులు" అని వాడారు. ఇది చాలా తప్పు. భవిష్యత్తులో అలా ఎప్పుడూ భావించవద్దు. నేను మీలాంటి వాడినే. కాకుంటే కాస్త ఎక్కువగా చదువు తుంటాను, పని ఏమీ లేదు గనుక. అంతకు తప్ప ఏమీ లేదు.

3. మీ పాప ఫంక్షన్ చేయాలనే మీ కోరిక బాబా తీర్చి నందుకు సంతోషము.

అమ్మా! మానవుని దు:ఖమునకు కారణమేమి. అన్ని మతాలు, బౌద్ధ, జైన, ముస్లిం, క్రీస్తు, హిందూ మతాలు ఏమి చెపుతున్నాయి. సాయి ఏమి చెప్పారు.

సర్వదు:ఖాలకూ మూలం కోరికే. దానిని మీరు ఎంత చంపితే అంత శాంతి, సుఖము అనుభవిస్తారు. అయ్యో కోరికే లేకుంటే ఇక బతకడం దండగ అనుకోకండి. సాయిచరిత్ర, గురుచరిత్ర చదివాక గంటల తరబడి యోచించండి. అలాంటి తీవ్రమైన యోచన కూడా పారాయణకంటే గొప్పదే.

గురువును తెలుసుకోవాలి, ఎందుకొచ్చినట్లు, పిడకలేరు కోడానికా ?

శ్వాస వాయువులో, మట్టి మట్టిలో కలిసాక నీవు చేయగల్గిందేముంది, అన్నారు సాయి. గనుక మనం బ్రతికి ఉండగానే ఏమి చేయాలి? కోరికల నుండి బయట పడడమే మనం

చేయదగ్గ, చేయవలసిన పని. అది సాగనప్పుడు ఎన్ని పనులు చేసినా దు:ఖం వెంటాడుతూనే ఉంటుంది. పనులు అంటే సాధనలు అని భావం.

భయము ఆందోళన మనలో ఉన్నాయంటే దానికి కారణం మనలో సాయి పైగల అవిశ్వాసమే కారణమంటారు మాష్టారు. ఆయన మనలను కనిపెట్టి చూస్తున్నాడు. మన కష్టాలన్నీ మన ఉజ్వల భవిష్యత్తుకే అనే గుర్తుంటే, ఇక భయం ఆందోళన రావు. అలాంటి ఎరుకతో, గుర్తుతో సాయిని గట్టిగా ఒక్క క్షణం వదలకుండా పట్టుకోవాలంటే మన పుణ్యం చాలా గొప్పదిగా ఉండాలి అంటారు గీతలో గాని, సాయిగాని. ఈ పుణ్యం పెంచుకోవాలంటే ఏ జీవికి ఉపకారం చేసినా పుణ్యమే. ఏ జీవికి అపకారం చేసినా పాపమే అంటారు వేమన గారు. ఏదో జీవులకు ఉపకారం చేసేది చేస్తూనే ఉన్నాము. ఆ జీవి రూపంలో సాయియే ఉన్నారన్న తీవ్ర ఎరుకతో చేస్తే అనంతమైన పుణ్యం వస్తుంది. అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకోయ్యా అన్నారు శ్రీ స్వామి వారు. ఏ ప్రాణిని ఆదరించినా నన్నే ఆదరించినట్లన్నారు సాయి. అంతకంటే గూడా త్రికరణ శుద్ధి గల నామజపం గొప్ప పుణ్యకార్యం. మీ కష్టాలను తలుచుకొని బాధపడే దానికంటే వాటినే ఆధారంగా చేసుకొని బాబాను స్మరించి ఈ ఊబిలో నుండి బయట పడే తీవ్ర ప్రయత్నం చేయండి. మీరు మీ బిడ్డలకు చక్కని సంస్కారాలు, అలవాట్లు నేర్పించే ప్రయత్నం చేయండి. ఆస్తిపాస్తులు ఇవ్వలేక పోతున్నామనే చింత పూర్తిగా వదలండి. మనం ఇచ్చినవి వారికి సంతృప్తినిస్తాయా? “మానవుడిచ్చింది నిలవదు, భగవంతుడిచ్చింది తరుగదు” అన్న సాయి మాట మరువకండి.

మానవుడు తరించాలంటే కష్టాలే గొప్ప వరాలంటారు మాష్టారు. కష్టాలు వచ్చినప్పుడు అందరూ ఏడుస్తూ కూర్చుంటారట. చక్కని గురుభక్తుడు ఆ కష్టాలనే తనకు సద్గురు అనుగ్రహించిన వరాలని తలచి వాటి వల్ల అనుక్షణం దైవస్మరణ మరువకుండా సాగించి ముక్తి నొందుతారు అంటారు మాష్టారు. వారలా చేశారు. మనలనూ అలాగే చేయమంటారు.

4.శ్రీ స్వామి వారి దగ్గర ఉండాలంటే మీకు ఇబ్బంది లేదు. ఇప్పుడు శ్రీ సాయిమాస్టర్ నిలయంలో అలమరలు, తలుపులు పెట్టాము. మీరు రెండు లాకర్లు తీసుకొని వాటిలో మీ సామాను భద్ర పరచుకోవచ్చు.

5. నీ మీద అపవాదులు వేశారన్నారు. అదంతా మీ మంచికే సాయి అలా చేయిస్తున్నారు. నిరపరాధులను దూషిస్తే దూషించిన వారి పుణ్యం, దూషణకు

గురియైన వారికి వస్తుందట. దూషణ అనుభవించిన వారి పాపం దూషించిన వారు తీసుకుంటారట. ఇది నూటికి నూరు పాళ్ళు సత్యం (వార్తాలాపం).

6. మందిరంలో సేవచేసే ఆమెకు బాబా డబ్బు ఇచ్చేందుకు ఎవ్వరూ ఆక్షేపణ చెప్పకూడదు. బాబా డబ్బులేకుంటే మనమైనా కాస్త వేసుకొని ఇవ్వాలి. తప్పక ఆమెకు ఇవ్వండి, నా వాటాగా 50 రూపాయలు పుస్తకాల డబ్బులో తీసి ఇవ్వండి.
మీరు త్వమేవమాతా పితాత్వమేవ అనే శ్లోకం మరచి పోవద్దు. నీవు చూచేదంతా కలసి నేనే అనే బాబా మాట ఆచరణలో పెట్టండి. మీకు కష్టాలు 0 ఏదక్షిణలైనా మందిరంలో కుదరకుంటే ఇంట్లోనైనా చేస్తుండండి. కుర్చీలో పటం పెట్టి, ఇంట్లో అయితే ఒక

కలిగించేవారి ఎడల ఎలాంటి ద్వేషభావమూ రాకుండా చూచుకోండి. పైకి కాదు అంతరాత్మలో మీ మనసు మీకు సాక్షి. బాబా నా ప్రారబ్దం పూర్తిగా ఖర్చు అయ్యేటట్లు త్వరగా చేయకూడదా? నాకు శాంతి, తృప్తి, ఆనందం ఈ జీవితంలో ఎప్పుడు చూపుతావు. అని మాత్రమే ప్రార్ధించండి. ఇది చేయండి, అది చేయండి అని అడగడం దండగ. నాకేది మంచిదో అది నాకంటే మీకే బాగా తెలుసు. నా మంచిని కోరే ఓ దేవా! నిన్నే నేను శరణుపొంది నీ ఆజ్ఞలను పాటించేటట్లు చేయండి అని ప్రార్ధన చేస్తూ... నిత్యం అరగంట టైం పెట్టుకొని చేయండి.

శ్రీ స్వామి వారి కృప సదా మీ కుండాలని ప్రార్ధిస్తూ
పె.సుబ్బరామయ్య.

## సాధన-గురు కృప

గొలగమూడి
16-02-1997

పూజ్యశ్రీ D.నాగేశ్వరరావు గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు. మీ లెటరు చేరినది. మీరు సత్సంగములో చక్కగానే చెప్పారు. వారి చరిత్ర ప్రచురణకు మనం ఉడతా భక్తితో సమర్పించగలగడం మన అదృష్టం. 2 అవధూత లీలలు అని వ్రాసారు. కనుక అవధూత లీల అనే గ్రంథాలు పంపుచున్నాను. వెంటనే డబ్బు పంపనక్కరలేదు, నిదానంగా పంపండి. లక్ష్మక్క గారికి నమస్కారములు తెలుప ప్రార్ధన.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ఉద్ధాస్వామి

శ్రీ స్వామి వారి ఫోటోలు నాకు హైదరాబాదు నుండి వచ్చి... వాటిని దమ్మపేట పంపడం... పోష్టుఖర్చులు వృధా అవుతాయి. గనుక మీరే వారికి D.D. పంపితే మీకే నేరుగా వారు ఫోటోలు పంపుతారు. వారి అడ్రసు “శ్రీ కందాళ సాయీశ్వర్ గారు, ఫోటో ఆర్టిస్టు, గాంధీ మెడికల్ కాలేజీ, హైదరాబాద్.”

పై అడ్రసు వారికి వ్రాస్తూ... ఒక కాపీకి 120 రూపాయలు, రిజిష్టర్ పోష్టు ఖర్చులుంటాయి. ఎక్కువ కాపీలు తెప్పించుకున్నాగానీ అంతే ఉంటుంది. కరెంటు పనికి వాడే పైపు ముక్కలో చుట్టి పెట్టి రిజిష్టర్ పోష్టు చేయమని వ్రాయండి. నేను కూడా వారికి వ్రాస్తున్నాను (మీకు పంపమని). నేను book పోస్టులో పంపే పుస్తకములు చేరగానే తిరిగి చేరినట్లు పోస్టుకార్డు వ్రాయండి.

అన్ని పనులూ పొట్టకూటికే గనుక ప్రతివారూ భగవంతుని ఆవిధంగా ఆరాధించుటకే కృషి చేస్తున్న ఎరుకతో పని చేయడమే సాధన. భగవంతుడు కరుణిస్తే తప్పక మనకు బంధాలు తెగిపోయి వారిలో ఐక్యమవుతాము. ఈలోగా భార్య పిల్లలు, ఇల్లు, వాకిలి, కర్తవ్య నిర్వహణ తప్పవు. పూర్వజన్మ ఋణానుబంధాలు తీరనిదే, తప్పుకో చూడడం అపచారము. వడ్డీ తోటి అనుభవించాలి. మన పని ద్వారా భగవంతుని ఆరాధిస్తుంటే, కొత్తవి బంధాలు తగులుకోకుండా చూచుకుంటుంటే, మనకు తప్పక ముక్తి ఎప్పుడైనా సాధ్యమే. అందుకే సత్సంగము, పారాయణ, పూజ, నామస్మరణ. అంతేగాని ఐహికమయిన వాటికోసం మాత్రమే కాదు. ఆ కరుణామయుడు వాటిని కూడా ప్రసాదిస్తారు.

నమస్కారములతో
పె.సుబ్బరామయ్య

గొలగమూడి
27-10-1997

పూజ్యశ్రీ D. నాగేశ్వరరావు గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు. మీ గ్రామం నుంచి వచ్చిన శెట్టిగారు post cards రెండిచ్చి తప్పక మీకు లెటర్ వ్రాయమని చెప్పారు. మీకు నేనేమి వ్రాయగలను. నాకు తోచిన మాష్టారుగారి మాటలు చెప్పుకుందాం.

ఆధ్యాత్మ జీవితంలో తప్పక ఋణానుబంధం ముఖ్య పాత్ర వహిస్తుంది. అన్ని జీవులకు అదే సూత్రమైనా ఆయా జీవులుగానీ, ఆధ్యాత్మిక వాసన లేని మానవులుగాని ఈ సూత్రాన్ని పట్టించుకోనే పట్టించుకోరు.

ఋణాను బంధాన్ని విశ్వసించు, ఏ ప్రాణినీ తోలెయ్యకు, ప్రేమతో ఆదరించు అని అందుకే బాబా చెప్పారు. ఈ సూత్రాన్ని పూజ్యపాదులు ఎంత చక్కగా ఆచరించి చూపారో చెప్పలేను. అందుకే వారు అందరికీ పూజనీయులైనారు. గ్రామంలో ఎన్నో కుక్కలుంటే కొన్ని కుక్కలే మన పంచకు రావడమేమిటి? అన్నీ రాకూడదా? రానే రావు. ఋణానుబంధాన్ని అనుసరించే వస్తాయి. అందుకే వాటికి శిక్ష లేకుండా శిక్షణ ఇచ్చి ఇంట్లోకి పోకుండా సత్సంగం రూములో హాయిగా పడుకొనే స్వేచ్ఛ ఇచ్చారు. వేళకు పింగాణి ప్లేట్లో ఎంతో అన్నం వాటికి పెట్టేవారు. ఎంతో మంది మనుషులను కూడా ఇలాగే సాకారు.

ఒకతను తణుకు, ఎంతో సోమరి. సంసారం పోషించలేక కాశీ వగైరా తిరిగాడు. తర్వాత ఋణానుబంధాన్ననుసరించి విద్యానగర్ వచ్చాడు. మాష్టరుగారు ఆయనకు హోమియో డిస్పెన్సరీకని కట్టిన పక్క రూము ఇచ్చి మెస్సులో భోజన వసతు లేర్పరచి, చిల్లర ఖర్చులకు డబ్బిచ్చేవారు. కానీ అతని సోమరితనం మాష్టరుగారికెలా తెలుస్తుంది. రూము ఎప్పుడూ చిమ్ము కోడు, రూమునిండా ఇసుక, సిగరెట్టు ముక్కలు. తన బెడ్ విదిలించి పడుకునేవాడు. మాష్టరుగారు అతని కెన్నో పుస్తకాలిచ్చినా, అన్నీ చదివేసినట్లు నటించేవాడు. చదువనే చదువడు. నాలుగు వేళలా మందిరంలో హారతులు జరుగుతున్నాయి. మందిరం ప్రారంభోత్సవం కాకముందే జరిగేవి. ఉదయం హారతికి అసలు రాడు. మిగిలిన వాటికి ఎప్పుడో ఒక్కొక్కసారి వచ్చేవాడు.
మాలో రఘు అనే అతను "మీరెందుకు సార్ ఆ సోమరిని మేపుతున్నారు. అతని రూము మీరెప్పుడైనా చూచారా. సిగరెట్ ముక్కలు, ఇసుక తప్ప... అది మనుషులు నివసించే దానిలా ఉందా? అది పోనీ, బాబా గారి హారతికైనా వస్తాడా... రానే రాడు" అని చెప్పాడు. "అరే! అలాగా ఉదయాన్నే లేపండి వస్తాడు" అంటే లేపాము. మమ్ములను కసిరి కొట్టేవాడు. 3,4 రోజుల తర్వాత మరలా మాష్టరుగారికి చెప్పాడు. బలవంతానైనా అతనిని హారతికి తీసుకుపోండి... అని చెప్పి, మాష్టరుగారు కూడా అతనికి చెప్పారు. అతడు రానేలేదు. ఈ రఘు అతనికి వార్నింగ్ ఇచ్చి, ఆ రోజు వదిలేసి తెల్లవారి లేపితే ఏదో బూతు మాట ఈ రఘుని అన్నాడు. వెంటనే ఈ రఘు, అతని చెంపమీద చెళ్ళున వాయించాడు. హారతికి రాకుంటే నీ అంతు తేలుస్తానన్నాడు. అంతే అతను మాష్టరుగారికి కూడా చెప్పకుండా వెళ్ళిపోయాడు.

అతని ప్రవర్తన మాష్టరుగారికి తప్పక తెలిసి ఉంటుంది. ఋణానుబంధాన్ని పురస్కరించుకొని అతనిని మేపారు. అంతే, ఋణం తీరగానే కృతజ్ఞత లేకుండా చెప్పకుండా వెళ్ళిపోయాడు.

అతని ప్రవర్తన మాష్టరుగారికి తెలుసునని నేనెలా చెప్పగలుగుతున్నాను, ఒక ఉదాహరణ. అక్కడే రాజు అనే ఒక B.A. student ఉండేవాడు. వాళ్ళ గ్రామం ఉదయగిరి. అక్కడ గొప్ప ఔలియా ఉన్నాడని అందరూ చెపుతుంటారని మాష్టరు గారికి చెప్పగానే "నీవు మీ గ్రామం వెళ్ళినప్పుడు వారిని దర్శించు" అని చెప్పారు. ఈ రాజు ఔలియా దగ్గరకు పోగానే ఆయన రాజును తన దగ్గర నలభైరోజులు ఉండమని ఖురాన్ లోని ఒక కలిమా (మంత్రాన్ని) ఇచ్చి, 40 రోజులు అర్ధరాత్రి జపించమని, నియమాలు చెప్పాడు. ఆ మంత్రం ఎవ్వరికీ చెప్పకూడదని చెప్పాడు. ఆ student అలా జపిస్తుంటే ఒక రోజున పాము అతని కుడి కాలు తొడ ఎక్కే ప్రయత్నం చేస్తుందట. అతను భయపడి లేవబోయి కూడా లేవలేదట, కరిచేదైతే ఈ పాటికి కరిచే ఉండుగదా అని తిరిగి జపం మొదలు పెట్టగానే అది వెళ్ళిపోయింది. 35 రోజులకే కాలేజీకి పోవలసి విద్యానగర్ వచ్చి పై విషయం మాష్టరుగారికి చెపితే ఆ మంత్రమేమిటని అడిగారు. ఎవ్వరికీ చెప్పవద్దన్నారు సార్. అందువలన మీకు చెప్పలేనన్నాడు. వెంటనే మాష్టరుగారు ఇంటిలో నుండి ఒక ఖాళీ సిగరెట్ ప్యాకి తెప్పించి దాని పైన date వేసి, వ్రాసిపెట్టిన మంత్రం అతనికి చూపిస్తూ "ఇదేనటోయ్, నీకు వారిచ్చిన మంత్రం" అన్నారట. ఆ మంత్రం చూచి ఆ student నిర్ఘాంతపోయాడు. వెంటనే మాష్టరు గారన్నారట. "ఇక మీదట నీవా మంత్రం జపించవద్దు. నీలో ఇంకా "రాగ, ద్వేషాలు చావలేదు". 40 రోజులు నీవా మంత్రాన్ని పూర్తిగా జపిస్తే నీ నోటిగుండా వచ్చిన మాటల్లా జరిగి తీరుతుంది. కోపం వలన ఎదుటివాడు చావాలంటే చచ్చి తీరుతాడు అన్నారట. ఇన్ని రోజులు ముందుగానే, అతను నాకు చెప్పబోయే మంత్రాన్ని date తో సహా వేసి పెట్టిన మాష్టరు గారే గొప్పవారని ఆ మంత్రాన్ని జపించడం మానేశాడట. గనుక మాష్టరుగారికి ఆ తణుకు వ్యక్తి సామరి అని తెలిసే ఉంటుంది. కానీ ఋణానుబంధం తీరాలి గనుక అలా మేపారు. ఆ సహచర్యంలో అతనికి ఏ మాత్రం పుణ్యమున్నా కాస్త అయినా మారే వాడు. పూర్తిగా పుణ్యం శూన్యం గనుక చెప్పకుండా వెళ్ళాడు.

గనుక మానవులంతా మిశ్రమ కర్మలు చేస్తుంటారు. పుణ్యకర్మలు ఎక్కువగా చేయాలని, చేసేటట్లు ప్రోత్సహించాలని పెద్దలు మంత్రాలు ఏర్పరచారు. గీతలో కూడా దేవ, ద్విజ, గురు, ప్రాజ్ఞ పూజనం అని చెప్పారు. ఈ పూజ శారీరక, వాచిక, మానసికంగా ఉంటుంది గదా. ఎప్పుడు ఏ విధంగా చేయాలనిపిస్తే అలా చేస్తుంటే మనం మార్గానికొస్తాము.

అసలే చేయకుంటే తగిన ఫలితాలు పొందుతాము. అసలు బాగుపడడం ఎట్లాగా అనే నిజమైన హృదయపూర్వక తపన కల్గించేదే పుణ్యకర్మ. ఈ ఋణానుబంధం ఎంత ముఖ్యమో తెలుసుకొని, తాజుద్దీన్ బాబా చెప్పినట్లు ఎవరి మనస్సూ గాయపరచకుండా నడుచు కుంటుంటే సాయి కరుణిస్తాడు.

నమస్తే

పె.సుబ్బరామయ్య.

లక్ష్మక్క గారికి, శాస్త్రి గారికి, నాగమణి గారు, రాఘవులు గారు, రాజు తదితరులందరికీ శ్రీ స్వామి వారి ఆశీస్సులు.

నా నమస్కారములు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | దారి చేర్పులో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాస్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బూడిద రంగప్పబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండీ స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ యుత్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ నాంపల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి హారతులు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్లి మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిజ సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టి కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాస్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భవన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాస్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర